# ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై కొరడా

**● జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్ ద్వారా ప్రత్యేక పర్యవేక్షణ ● 583 ఫిర్యాదులకు 564 పరిష్కారం ● 61.10 లక్షల విలువైన నగదు, లిక్కర్, ఇతర వస్తువుల సీజ్**



రాయచోటి కలెక్టరేట్, మేజర్‌న్యూస్: జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై మొత్తం 583 ఫిర్యాదులు అందగా అందులో 564 ఫిర్యాదులకు పరిష్కారం అందించామని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిశోర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన వెంటనే రాయచోటి కలెక్టరేట్ నందు జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కేంద్రం ద్వారా ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై ప్రత్యేక దృష్టి సారించి వేర్వేరు ఫిర్యాదు వేదికల ద్వారా అందిన ఫిర్యాదులపై జిల్లా ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ఇందులో భాగంగా ఇప్పటివరకు మొత్తం 583 ఫిర్యాదులు అందగా 564 ఫిర్యాదులను పరిష్కరించగా 19 ప్రోగ్రెస్ లో ఉన్నాయని తెలిపారు.సి విజిల్ ద్వారా 74 ఫిర్యాదులు అందగా 74 ఫిర్యాదులను పరిష్కరించడం జరిగింది.ప్రింట్ మీడియా ద్వారా 52 ఫిర్యాదులు అందగా%జ%52 ఫిర్యాదులను

మిగతా 2 లో


17వ వసంతంలోకి

నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప / అన్నమయ్య

28 గురువారం, మార్చి 2024 పేజీలు: 08


# మెదలైన పోరు

## మదనపల్లిలో చంద్రబాబు...

## కడపలో జగన్...




● వైకాపాను చిత్తు చేసేందుకు యువత సమాయత్తం కావాలి ● జగన్‌కు రిటర్న్ గిఫ్ట్ ఇచ్చేందుకు ప్రజలు సిద్ధం ● మైనార్టీ హక్కులను కాపాడుతాం ● షాజహాన్ బాషాను గెలిపించండి ● టిడిపి అధికారంలోకి రాగానే మదనపల్లి జిల్లాగా ప్రకటిస్తాం ● ప్రజాగళం సభలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు వ్యాఖ్యలు

● చంద్రబాబుకు ప్రజలను మోసం చేయడంలో 45 ఏళ్ళ అనుభవం ఉంది ● ఒక్కడి పై ఒంటరిగా పోటీ చేసే సత్తా లేదు ● తిట్టిన వారితోనే పొత్తు ● తోడుగా నా సొంత చెల్లెళ్లను కూడా తెచ్చుకున్నాడు ● చిన్నాన్న వివేకానూ హత్యచేయించిన హంతకుడు చంద్రబాబు ● బ్రెజిల్ డ్రగ్స్ వెనుక వున్నది చంద్రబాబు, పురందరేశ్వరి బందువులు ● ఎక్కడ నేరం జరిగినా అందుకు చంద్రబాబు కారణం



మదనపల్లె, మేజర్‌న్యూస్: ఏపీలో అరాచక పాలనను అంతమొందించడానికి యువత సమాయత్తం కావాలని,మరో 47 రోజుల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి రిటర్న్ గిఫ్ట్ ఇచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.బుధవారం సాయంత్రం అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణం బెంగళూరు బస్టాండులో ఏర్పాటు చేసిన ప్రజాగళం భారీ బహిరంగ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి మదనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా, జిల్లాలోని ఇతర ఎమ్మెల్యే అభ్యర్థులైన నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి,మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, దాసిరిపల్లి జయచంద్రా రెడ్డి,అన్నమయ్య జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ జగన్ పాలనలో అన్న వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు.ఈ ఐదేళ్ల కాలంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బటన్ నొక్కింది ఎంత, బొక్కింది ఎంతా అని విమర్శించారు.తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే టిడిపి రక్షణ చట్టం,ముస్లిం డిక్లరేషన్ ప్రకటిస్తామని,సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసి ప్రజల జీవితాల్లో వెలుగు నింపుతామన్నారు.రాయలసీమ ప్రాజెక్టుల నిర్మాణానికి తెలుగుదేశం పార్టీ పెద్దపీట వేసిందన్నారు.ప్రాజెక్టు నిర్మాణం కోసం తాము 12 వేల కోట్లు ఖర్చు పెడితే,వైసిపి ప్రభుత్వం కేవలం 2 వేల కోట్లు మాత్రమే ఖర్చు పెట్టిందని విమర్శించారు.ముస్లిం మైనార్టీల సంక్షేమం కోసం పాటుపడిన ప్రభుత్వం తెలుగుదేశం అన్నారు.రంజాన్ తోఫా, దుల్హన్, దుకాణ్ మకాన్, విదేశీ విద్య తదితర పథకాలతో ముస్లింలకు అండగా నిలిచామన్నారు. వైకాపా ప్రభుత్వంలో వేలాది మంది ముస్లింలు దాడులకు గురయ్యారన్నారు.ముస్లిం మైనార్టీల హక్కులను స్పష్టం చేశారు. మదనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా షాజహాన్ బాషాను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.నాణ్యమైన మద్యాన్ని తీసుకొచ్చి తక్కువ ధరకే అందజేస్తామన్నారు.ప్రజలపై ధరల భారాన్ని తగ్గిస్తామని,సంక్షేమ పాలన అందజేస్తామన్నారు. గతంలో తాను అనేకసార్లు మదనపల్లికి వచ్చానని,ఇంతటి ప్రజాస్పందనను ఎప్పుడూ చూడలేదన్నారు. దీనిని బట్టే ప్రభుత్వంపై ప్రజలు ఎంత అసంతృప్తితో ఉన్నారో అర్థమవుతుందన్నారు.

మిగతా 5 లో

ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: ఎన్నికల సమరానికి సిద్ధంకండి...పెత్తందారి పార్టీల మధ్య యుద్ధం చేద్దాం అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. బస్సు యాత్ర సందర్భంగా తొలి బహిరంగ సభ ప్రొద్దుటూరులో బుధ వారం జరిగింది. ఈ సభలో ఆయన మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి అనే ఒక్కదిపై పోటీకి ఏ ఒక్క పార్టీకి దమ్ములేదు. దత్త పుత్రుడు,ప్రత్యక్షంగా కేంద్రం నుంచి ఒక పార్టీ, పరోక్షంగా ఒక కేంద్ర పార్టీ ఇలా మూకుమ్మడి గా దాడి చేసేందుకు సిద్ధమయ్యారు. తోడుగా నా సొంత చెల్లెళ్లను కూడా కలుపుకున్నారు. మా చిన్నాన్న వివేకా నందరెడ్డిని హత్య చేయించిన హంతకుడు చంద్రబాబు, ఎన్. టి.రామారావును వెన్నుపోటు పొడిచి ఆయన పార్టీని లాక్కుని ఆయనను హత్య చేసిన హంతకుడు చంద్రబాబు అన్నారు.బ్రెజిల్ నుంచి వచ్చిన డ్రగ్స్ వెనుక ఉన్నది చంద్రబాబు, ఆయన వదిన రాష్ట్ర బిజెపి అంద్యక్షురాలు పురంధరేశ్వరి,ఆమె బంధువులు అన్నారు.రాష్ట్రంలో ఎక్కడ నేరం జరిగినా దాని వెనుక వుండేది చంద్రబాబు అన్నారు.58 నెలల వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అవ్వ,తాతల కోసం,అక్కా,చెల్లెళ్ళ కోసం,ఎస్ సి,బిసి, మైనారిటీ, ఈబిసి లకోసం అభివృద్ధి పథకాలు చేసింది వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అన్నారు.దేశంలో ఎక్కడా లేనివిధంగా సచివాలయాలు ఏర్పాటు చేసి ప్రజల వద్దకు పాలన తెచ్చింది వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అన్నారు.రెండు లక్షల ముప్పై రెండు వేల ఉద్యోగాలు ఇచ్చి




నిరుద్యోగుల జీవితాలలో వెలుగు నిచ్చింది మనమే అని ప్రతి ఇంటికి తెలియచేయండి అన్నారు.ఫ్యాన్ ఇంట్లో ఉండాలి..సైకిల్ ఇంటి బయట ఉండాలి... టీ కప్పు సింక్ లోనే ఉండాలి అని ఇంటింటికి చెప్పండి.ఈ ఎన్నికలు పేదల భవిష్యత్ కోసం అని చెప్పండి అన్నారు.ఏమీ విమర్శించారు అని తెలుసుకునేందుకు పచ్చ పత్రికలు చూస్తాను అయితే చదివిన తరువాత విలువలు లేని ఆ పత్రికలను పక్కన పారేయాల్సి వస్తోంది అన్నారు.175 కు 175 ఎమ్మెల్యేలు,25 కు 25 ఎంపి సీట్లు గెలిచి తీరాలని, ఒక్కటి కూడా తగ్గనీ కూడదు అన్నారు. వైయస్సార్ కడప జిల్లాలోని ఏడు ఎమ్మెల్యే సీట్లు, ఒక ఎంపీ సీటు పూర్తిగా వైఎస్ఆర్సిపి పార్టీకి రావాలన్నారు. తమ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి శాసనసభ్యులను, ఎంపీని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

మొదటిపేజీ తరువాయి

## ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై కొరడా

పరిష్కరించడం జరిగింది.కంప్లైంట్ మానిటరింగ్ యాప్/సీఈవో ద్వారా 16 ఫిర్యాదులు అందగా 9 ఫిర్యాదులను పరిష్కరించగా, 07 ప్రగతిలో ఉన్నాయి.డిస్ట్రిక్ట్ కాల్ సెంటర్ ద్వారా 7 ఫిర్యాదులు అందగా 7 పరిష్క రించడం జరిగిందని,ఎన్.జి.పి.ఎస్.(1950) ద్వారా 72 ఫిర్యాదులు అందగా 72 పరిష్కరించడం జరిగిందని, ఎన్.జి.ఎస్.పి (సిటిజన్) యాప్ ద్వారా 337 ఫిర్యాదులు అందగా 328 పరిష్కరించడం జరిగిందని 9 ప్రగతిలో ఉన్నాయని,ఆఫ్ లైన్ ద్వారా 25 ఫిర్యాదులు అందగా 22 పరిష్క రించగా మూడు ప్రగతిలో ఉన్నవని,ఎఫ్.ఎస్.టి., ఎస్.ఎస్.టి., పోలీసు ఎన్ఫోర్స్మెంట్ టీమ్స్ ద్వారా చేపట్టిన సీజర్ మేనేజ్మెంట్ ప్రక్రియ ద్వారా కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుండి ఇప్పటి (27-03-2024)వరకు.. జిల్లా వ్యాప్తంగా మొత్తంగా 61.10 లక్షల విలువైన నగదు, వస్తువులను సీజ్ చేయడం జరిగిం దన్నారు. ఇందులో 26.81లక్షల మేర నగదు, 14.89 లక్షల విలువైన లిక్కర్, 1.40 లక్షల విలువైన గంజాయి, 17.90 లక్షల విలువైన బంగారు, వెండి మరియు ఇతర వస్తువులను సీజ్ చేయడం జరిగింది. అలాగే ఎంసిసి అతిక్రమణల క్రింద 07 ఎఫ్.ఐ.ఆర్ కేసులు నమోదు చేయడం జరిగిందని ఆయన ప్రకటించారు.

## సిద్ధం సభకు తరలి వెళ్లిన డి.ఎస్.ఆర్ యువసేన



పులివెందుల టౌన్. మేజర్న్యూస్: ఆంధ్రప్రదేశ్ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని మళ్లీ సీఎం చేసుకోవడానికి మేమంతా సిద్ధమని పులివెందుల 31 వ వార్డు కౌన్సిలర్ సుజాత దేని తెలిపారు. బుధవారం నాడు ఉదయం ప్రొద్దు టూరులో జరగబోయే సిద్ధం బస్సు యాత్ర సభకు కౌన్సిలర్ సుజాత దేని ఆధ్వర్యం లో డి ఎస్ ఆర్ యువసేన సమక్షంలో క్రిస్టియన్ లైన్, నగరిగుట్ట యువకులు పెద్ద ఎత్తున బయలుదేరి వెళ్లడం జరిగినది. అనంతరం దేని మాట్లా డుతూ పులివెందుల నియోజకవర్గాన్ని లక్ష మెజార్టీతో గెలిపించి సీఎం జగన్ అన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా, నాలుగు లక్షల పైన కడప ఎంపీగా వైయస్ అవినాష్ రెడ్డి అన్నను గెలిపించడానికి మేమంతా శాయిశక్తుల పోరాడు తామని ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు ప్రజాస్వామ్యానికి పునాది



సంబేపల్లె, మేజర్న్యూస్: ఓటు వజ్రాయుధం ప్రజాస్వామ్యానికి పునాది వంటిదని తహసిల్దార్ శ్రీనివాసులు తెలిపారు. బుధవారం సంబేపల్లిలో ఓటు వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహ సిల్దార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో వజ్రాయుధమైన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డబ్బుకు ,మధ్యానికి ఇతర ప్రలోభాలకు లోను కాకుండా సమాజానికి మేలు చేసే వ్యక్తిని ఎన్ను కోవాలని సూచించారు. ఆదర్శవంతమైన వ్యవస్థను ఏర్పాటు చేసుకునేందుకు ఓటును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంద న్నారు. ఓటు నమోదు ఇంకా చేసుకోని వారు ఏప్రిల్ 15లోగా తమ ఓటును నమోదు చేసుకోవాలన్నారు. చేర్పులు, మార్పులు, సవరణలు చేసుకు నేందుకు ఆకాశం ఉందన్నారు. విదేశాలలో ఉన్న వ్యక్తులకు అక్కడి పౌర సత్వం లేని వారికి కూడా భారత దేశంలో ఓటు హక్కును నమోదు చేసుకోవచ్చన్నారు. దేశంలో ఎక్కడైనా ఒకే చోట ఓటును నమోదు చేసుకోవాలని తమ ఓటు హక్కును ఎక్కడ కావాలంటే అక్కడికి మార్పు చేసుకోవచ్చని తెలియజేశారు. 85 ఏళు పైబడిన వారు ఎక్కడికి కదలిలేని స్థితిలో ఉన్న వారికి మాత్రమే వారి ఇంటి దగ్గరికి వచ్చి ఓటును నమోదు చేయడం జరుగుతుందన్నారు. పోలింగ్ తేదీకి రెండు మూడు రోజులు ముందుగా బి ఎల్ వో లు, వీఆర్ఏలు ఓటర్ స్లిప్పులను ఓటర్లకు పంపిణి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ ఉస్మాన్ సాహెబ్ ఈవోపీఆర్డి రవీందర్, రెవిన్యూ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా ఉంటా

### మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి



రామాపురం మేజర్ న్యూస్:నన్ను నమ్ముకున్న కార్యకర్తలకు నిరంతరం వారికి అందుబాటులో ఉండే అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం మండలంలోని హసనాపురం పంచా యతీ గొల్లపల్లిలో ఓ వివాహానికి హాజరై ఆయన తన అనుచర కార్య కర్తలతో కొద్దిసేపు ముచ్చటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా మా కుటుంబాన్ని ఆదరించి అభిమానించే మాకు అండగా నిలిచిన కార్య కర్తలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా నేను వారి వెన్నంటేనే ఉంటా నని ఎవరు ఆ ధైర్య పడద్దని ఆయన అన్నారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లు కాలాడి ప్రభాకర్ రెడ్డి, మద్దిరేవుల రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## మేమంతా సిద్ధం కార్యక్రమానికి తరలిన నాయకులు



పులివెందుల టౌన్. మేజర్న్యూస్: మేమంతా సిద్ధం బస్సు యాత్రలో భాగంగా ప్రొద్దుటూరులో ప్రారంభమయ్యే బహిరంగ సభకు బుధవారం పులివెందల 23వ వార్డు నుంచి కార్యకర్తలు తరలి వెళ్లారు. 23 వ వార్డు ఇన్చార్జి మురళీమోహన్ ఆధ్వర్యంలో రెండు బస్సులకు వైయస్సార్సీపి అభి మానులు పార్టీ శ్రేణులు కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన బస్సు యాత్రను విజయవంతం చేసేందుకు పార్టీ కార్యకర్తలు భారీగా తరలించాలని పిలుపునిచ్చారు. వందలాది మంది కార్యకర్తలు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పార్టీ కార్యకర్తలు ప్రొద్దుటూరులో జరిగే బస్సు యాత్ర కార్యక్రమానికి తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో రవిశంకర్, సంపత్, నాగబాబు ,ఖాదర్బాషా, దశరథ రామిరెడ్డి, మహబూబ్ బాషా, రాజీ , గండి బోర్డు మెంబర్ సోమ కళావతి, రత్నం, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు ఘనస్వాగతం పలికిన నాదెండ్ల అరుణ్ తేజ



మదనపల్లె, మేజర్న్యూస్ : అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణంలో బుధవారం సాయంత్రం జరిగిన ప్రజాగళం భారీ బహిరంగ సభకు హాజరైన టిడిపి అధినేత,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు మదన పల్లి నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు నాదెండ్ల అరుణ్ తేజ ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా అరుణ్ తేజ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుని కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు.ఆయన ఉత్తేజపూరిత ప్రసంగం పార్టీ శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహం నింపిందన్నారు. ఆయన సూచనల మేరకు ఉమ్మడి అభ్యర్థి షాజహాన్ బాషా గెలుపునకు మూడు పార్టీల శ్రేణులు శక్తివంచన లేకుండా పనిచేయాలన్నారు.ఇంత వయసు లోనూ రాష్ట్ర ప్రయోజనాలు, యువత భవిష్యత్తు కోసం చంద్రబాబు పడుతున్న ఆరాటం తనకు స్ఫూర్తినిచ్చిం దన్నారు. మరో మూడు నెలల్లో ఏపీలో ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని, మరోసారి ముఖ్యమంత్రి పీఠాన్ని చంద్రబాబు నాయుడు అధిరోహిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## ఘనంగా రామ్ చరణ్ పుట్టినరోజు వేడుకలు



కడప టౌన్, మేజర్న్యూస్: మెగాస్టార్ చిరంజీవి కుమారుడు ప్రముఖ కథానాయకుడు గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ పుట్టినరోజు వేడుకలు బుధవారం కడప జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు పంద్రా రంజిత్ కుమార్ ఆధ్వర్యం లో కడప నగరంలో ఘనంగా నిర్వహించారు. రామ్ చరణ్ పుట్టిన రోజు సందర్భంగా మండుటెండలను దృష్టిలో ఉంచుకొని ప్రజల దాహార్తి తీర్చేం దుకు చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రముఖ జర్నలిస్ట్ ఉప్పు శ్రీకాంత్ మరియు కడప మెగా అభిమాని అబ్బన గారి రాజగోపాల్ పాల్గొని రిబ్బన్ కట్ చేసి చలివేంద్రాన్ని ప్రారంభించారు కడప టౌన్ రామ్ చరణ్ యువశక్తి అధ్యక్షులు రాజశేఖర్ ఆధ్వర్యంలో మెగా అభిమానుల మధ్య కేక్ కట్ చేసి అభిమానులకు పంచి సంబరాలు జరుపు కున్నారు. ఈ సందర్భంగా పంద్రా రంజిత్, రాజశేఖర్ లు మాట్లాడుతూ అత్యంత సామాన్య కుటుంబం నుంచి వచ్చిన చిరంజీవి మెగాస్టార్ గా ఎలా ఎదిగారో అదేవిధంగా రామ్ చరణ్ కూడా తన ప్రతిభ, పట్టుదల, కృషితో సినీ ప్రపంచంలో తనదైన ముద్ర వేసుకున్నారని తెలిపారు. మెగాస్టార్ తనయుడిగా ఆయన వారసత్వాన్ని పునికి పుచ్చుకొని పేద ప్రజలకు సహాయం అందించడం లోనూ, సామాజిక సేవా కార్యక్రమాలలోనూ దూసుకు పోతూ తండ్రికి తగ్గ తనయుడిగా పేరుగాంచారని పేర్కొన్నారు. ఆయన ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకుంటూ మెగా అభి మానులను అలరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెగా సీనియర్ అభిమానులు శీర్ల నాగరాజు వర్మ, గణేష్, తోటా సుమన్, వంశీకృష్ణ, కుమార్ నాయక్, బాలు నాయక్, సుధీర్ నాయక్, మౌలాలి, గిరీష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు బద్వేల్ అసెంబ్లీ టికెట్ దక్కించుకున్న బొజ్జ రోషన్న



బద్వేల్ మేజర్న్యూస్: బద్వేలు నియోజకవర్గంలో బిజెపి టిడిపి జనసేన పార్టీల పొత్తులో భాగంగా బద్వేల్ నియోజకవర్గం టికెట్ విషయం పై ఆలస్య మైనప్పటికీ ఎట్టకేలకు పట్టుదలతో పోరాడిన నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పట్టుదలగా ఉమ్మడి అభ్యర్థిగా ప్రకటించడం శుభ పరిణామని బిజెపి టిడిపి జనసేన కార్యకర్తలు అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.బద్వేలు నియోజకవర్గం రిజర్వేషన్ కేటాయించిన తర్వాత మొట్ట మొదటిగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా లక్కినేని అమృత్ కుమార్ 2009లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సీఎం కమలమ్మ చేతిలో ఓటమి పాలయ్యారు. అనంతరం 2014 ఎన్నికల్లో తిరివీది జయరాములు చేతిలో టీడీపీ అభ్యర్దిని, యన్ డీ విజయ జ్యోతి ఓడిపోయారు.2019 వైసీపీ అభ్యర్థి డాక్టర్ వెంకట సుబ్బయ్య పై టీడీపీ అభ్యర్థి గా డాక్టర్ ఓబులాపురం రాజశేఖర్ పై పోటీ చేసి అతి తక్కువ ఓట్లతో అపజయం పాలయ్యారు.అనంతరము బద్వేలు ఎమ్మెల్యే డాక్టర్ వెంకట సుబ్బయ్య మరణించడంతో ఉపఎన్నికలు జరిగాయి .అయితే తెలుగుదేశం పార్టీ స్థానిక ఎమ్మెల్యే మరణించిన తరువాత ఏ పార్టీ అయినా వారి కుటుంబ సభ్యులకు అవకాశం కల్పిస్తే ఆ స్థానంలో పోటీ చేయకుండా ఉండాలని తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకుడు చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు పోటి నుండి విరమించు కోవాలనే తీర్మానానికి కట్టుబడి పోటీ చేయలేదు. 2024 లో జరుగుతున్న ఎన్నికలలో పోటీ చేసేందుకు సంసిద్ధంగా ఉన్న ప్పటికీ కేంద్ర ప్రభుత్వము బిజెపి టీడీపీ జనసేన పార్టీ ల పోత్తులోబాగంగా బద్వేల్ బీజేపీకి కేటాయించడం జరిగింది. నియోజక వర్గ పరిధిలో గల ప్రజలు పార్టీ నాయకులు కార్యకర్తలు మొదటగా పార్టీ టికెట్ ఎస్సీలకు కేటాయించడం జరిగింది . ప్రస్తుతం జరుగుతున్న 2024 ఎన్నికలలో బిజెపి టిడిపి జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా బొజ్జ రోషన్న ను ప్రకటించడంతో నియోజకవర్గంలో పార్టీ క్యాడర్ కార్యకర్తలు ప్రజా ప్రతినిధు లందరూ పట్టుదలగా అభ్యర్థి విజయానికి కృషి చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.

# రానున్నవి అన్ని మంచి రోజులే

## శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి ప్రారంభోత్సవం లో మండిపల్లి



రాయచోటి, మేజర్‌న్యూస్: రానున్నవి అన్ని మంచి రోజులేనని, భగవంతుని దయతో రాజంపేట నియోజకవర్గం అభివృద్ధి దిశగా నడిపించే అవకాశం లభిస్తుందని రాయచోటి టిడిపి అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలియజేశారు. బుధవారం అన్నమయ్యజిల్లా రాయచోటి నియోజకవర్గంలోని సంబేపల్లి మండలం, దుద్యాల గ్రామం, వడ్డిపల్లెలో నూతనంగా నిర్మించిన శ్రీ వెంకటేశ్వర స్వామి గుడిప్రారంభోత్సవంలో పాల్గొన్న ఆయనకు గ్రామస్తులు పూలదండలు మంగళహారతులు మంగళ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన గుడి ప్రారంభోత్సవం చేసి వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి పూజారులిచ్చిన తీర్థ ప్రసాదాలను అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గ ప్రజ లందరూ సుఖ సంతోషాలతో ఉండాలని,ఈ రాక్షస పాలన పోయి రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలిచి చంద్రబాబునాయుడు ముఖ్య మంత్రి కావాలని కోరుకున్నామన్నారు. అనంతరం అక్కడికి వచ్చిన ప్రజలతో ఆప్యాయంగా పలకరించారు.ఈ కార్యక్రమంలో రాహుల్ రెడ్డి, ప్రముఖ వ్యాపారవేత్త శ్రీనివాసులు రెడ్డి (కోడి శ్రీను), మాజీ సర్పంచ్ కోటిరెడ్డి, రవీంద్రారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి మరియు దుద్యాల గ్రామ ప్రజలు వడ్డేపల్లి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా మారెమ్మ తల్లి జాతర,ముక్కంటేశ్వర స్వామి తిరునాల

## - హాజరైన వైసీపీ అభ్యర్థి నిస్సార్ అహమ్మద్,నరేష్ కుమార్ రెడ్డి



మదనపల్లె,మేజర్‌న్యూస్ : మదనపల్లి మండలం,కోటవారిపల్లి తాండా నందు భక్తిశ్రద్ధల మధ్య మారెమ్మ తల్లి జాతర జరిగింది.బుధవారం జరిగిన ఈ జాతరకు వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థినిస్సార్ అహమ్మద్, మాజీ ఎమ్మెల్సీ బి.నరేష్ కుమార్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలు మరియు హరికృష్ణ నాయక్ ల సంయుక్త ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. అలాగే శాలువ, పూలమాలతో సన్మానించారు.ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ మారెమ్మ తల్లి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఉండాలని సకాలంలో మంచి వర్షాలు కురిసి, ప్రజలంతా పాడి పంటలు ఆయురారోగ్యాలతో సంతోషంగా వుండాలని వేడుకున్నట్లు పేర్కొన్నారు. అంతే కాకుండా త్వరలో జరుగబోవు ఎన్నికల్లో శాసనసభ అభ్యర్థిగా తాను మరియు పార్లమెంట్ వైఎస్ఆర్సిపి అభ్యర్థిగా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి ప్రజల మద్దతు అమ్మవారి ఆశీస్సులతో విజయం సాధిస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజలంతా గత ఐదు సంవత్సరాల జగనన్న పాలనలో చూసిన సంక్షేమం అభివృద్ధిని గమనించి వైఎస్ఆర్సిపి పార్టీకి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. మేనిఫెస్టోలో చెప్పిన అన్ని హామీలను అమలు చేసిన నేత జగన్మోహన్ రెడ్డి అన్నారు. నియోజకవర్గంలో తనను గెలిపిస్తే ప్రజల పక్షాన నిలచి అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి ముందు ఉంటానన్నారు. మాజీ ఎమ్మెల్సి నరేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంతోనే రెండవసారి జగనన్న ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడం జరుగుతుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్న,కరోనా విపత్తు వచ్చిన అన్నింటిని అధిగ మించి ప్రజల పక్షాన నిలచి ప్రతి గడపకు సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చిన ప్రభుత్వం వైఎస్సార్సీపి అన్నారు. కావున మరొకసారి జగనన్న ప్రభుత్వానికి అవకాశం ఇచ్చి ఆశీర్వదిస్తే మరిన్ని పథకాలతోపాటు అభివృద్ధి చేసి రాష్ట్రాన్ని దేశానికి దిక్సూచిగా మారుస్తారని తెలిపారు.అలాగే మదనపల్లి నియోజకవర్గం రామసముద్రం మండలం ఊలపాడు పంచాయతీ నరసాపురం గ్రామంలో వెలసిన ముక్కింటేశ్వర స్వామి తిరునాలకు మదనపల్లి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్ మరియు మాజీ ఎమ్మెల్సి నరేష్ కుమార్ రెడ్డి లు హాజరయ్యారు.ఈ సందర్భంగా మండల వైసీపీ నాయకులు నరసాపురం గ్రామస్తులు పూలమాలలతో మేళతాళాలతో స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామి వారిని దర్శించుకొన్నారు. ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# రెవెన్యూ వైపల్యాలే భూ పోరాటాలకు మూలం...!

## వామపక్షాలను విశ్వసిస్తున్న పేదలు ప్రజలకు దూరమవుతున్న రెవెన్యూ అధికారులు



బద్వేలు మేజర్‌న్యూస్: బస్తీ దిశగా పరుగులు తీస్తున్న బద్వేలు పట్టణ జనాభా పరిధి పోటీపడి పెరిగిపోతున్నాయి విద్యా ఉపాధి అవకాశాల కోసం పట్టణానికి వెల్లువెత్తుతున్న ప్రజలతోపాటు కొనుగోలు సామర్థ్యం ఎక్కువ కలిగిన మునక ప్రాంతపు వాసులు సైతం బద్వేలును బద్వేలు పట్టణము మంచి నివాస ప్రాంతంగా ఎన్నుకోవడం వల్ల నానాటికి పట్టణ పరి ధి విస్తరిస్తుంది.ఈనేపథ్యంలో పలు రియల్ ఎస్టేట్ సంస్థలు తమ తమ వెంచర్లను పట్టణంలోని మైదుకూరు రోడ్ సిద్ధవటం రోడ్ నెల్లూరు రోడ్డులలో ఏర్పాటుచేసి అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు కొనుగోలు సామర్థ్యం కలిగిన వ్యక్తులు వెంచర్లను ఆశ్రయిస్తుండగా పేద ప్రజలు నివాస స్థలాల కోసం బద్వేలు గోపవరం మండలం కార్యాలయాలకు పరుగులు తీస్తున్నారు. యధావిధిగా మొద్దు నిద్ర వదలని రెవెన్యూ అధికారులు లంచాల మైకము నుండి పూర్తిగా తేరుకోకపోవడం ప్రజలకు జవాబు దారితనంగా సేవ లు అందించాల్సిన రెవెన్యూ శాఖలలోని అధికారులు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు ప్రతి పనికి ఒక రేటు నిర్ణయించి భారీ మొత్తాలలో ముడుపులు అందుకుంటూ ప్రభుత్వ నిబంధనలు కాలరాస్తూ అవినీతి సామ్రాజ్యాలను ఏర్పాటు చేసుకుంటున్నారు. ఒకవైపు ఏసీబీ అధికారులుఅవినీతి సామ్రాట్లుగా వ్యవహరించే వారి భారతం పడుతూన్న కొంతమంది అవినీతి అధికారులు జంకు బొంకు లేకుండా అక్రమాలకు పాల్పడుతున్నారు ప్రభుత్వ శాఖల్లోని ఉద్యోగులకు భారత రాజ్యాంగం కల్పించిన అవకాశాలను అడ్డుగోలుగా వాడుకుంటూ ప్రజలను దోచుకుని కోట్లకు పడగలుతున్నారు. అర్హులైన పేదలకు ఆశించిన నివాస స్థలాలు దక్కడం లేదు ప్రత్యామ్నాయంగా పట్టణ ప్రజలు గత్యంతరం లేని పరిస్థితుల్లో వామపక్ష పార్టీలవైపు మొగ్గు చూపారు పేదల అండతో రెండు వామపక్ష పార్టీలుసిపిఎం,సిపిఐ పోటా పోటి గా భూపోరాటం మొదలు పెట్టారు ఇందులో భాగంగా పట్టణంలోని రిక్షా కాలనీ, మార్తమ నగర్, సుందరయ్య కాలనీ, ఐలమ్మ కాలనీతోపాటు పలు కమ్యూనిస్టు నాయకుల పేర్లతో కాలనీలు అప్పటి పట్టణ శివారు ప్రాంతాలలో నెలకొల్పబడ్డాయి అనంతర కాలంలో పట్టణం విస్తృతి మరింతగా పెరిగి నేడు సదరు కాలనీలు కీలక నివాస ప్రాంతాలుగా మారాయి ఈస్ఫూర్తితో స్థానిక ప్రజలు వామపక్షాలపై నమ్మకం పెంచుకున్నారు చీకోడుతున్న రెవెన్యూ అధికారుల కంటే వెళ్ళగానే నివాస స్థలం కేటాయించి గుడిసెలు వేసుకునేందుకు ప్రోత్సహిస్తున్న వామపక్ష పార్టీలకు పేదలు తమ మద్దతుని ఇచ్చారు. ఈదశ లో తమతమ కాలనీలలో ప్రజా స్వామ్యంతో పనిలేని సమాంతర ప్రభుత్వాలను నిర్వహించాలని చెప్పుకోవ డంలో అతియోశక్తి లేదు

# జగనన్న కాలనీలో మంజూరు చేసిన ఇళ్లు 7079

## - పూర్తైనవి 310
## - ఇది పులివెందుల దుస్థితి
## - డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె మేజర్‌న్యూస్:జగనన్న కాలనీలో పేదలకు మంజూరైన ఇళ్లు 7079 కాగా అందులో 310 ఇళ్లు మాత్రమే నిర్మాణాలు పూర్తైనట్లు ఏపి కాంగ్రెస్ కమిటీ మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే వైకాపా లక్ష్యమని, ప్రతి పేదవాడి కళ్ళల్లో ఆనందం చూడటమే జగన్ ధ్యేయమని గొప్పలు చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి.. తను ప్రాతినిధ్యం వహిస్తున్న సొంత ప్రాంతమైన పులివెందులలో ఇలాంటి దుస్థితి వేరేదొకటి ఉండదన్నారు. 7079 ఇళ్లకు గాను కేవలం 310 ఇళ్లు మాత్రమే పూర్తి కావడం, అందులోనూ ఒక్క లబ్ధిదారు కూడా చేరకపోవడం గమనార్హమన్నారు. జగన్ అసమర్థత పాలనకు ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి అని ప్రశ్నించారు. పులివెందులలోనే ఇంత అధ్వానంగా ఉంటే రాష్ట్రంలోని మిగతా ప్రాంతాల పరిస్థితి మరేంత అధ్వానంగా ఉంటుందో ఆలోచించాలని తులసిరెడ్డి ప్రజలను కోరారు. అలాగే వేంపల్లె రోడ్ల విస్తరణ పనుల పేరుతో శిథిలంగా మార్చిందని వైకాపా ప్రభుత్వంపై ఆయన మండిపడ్డారు. ప్రజలు దుమ్ము ధూళితో నరకం చూస్తున్నారని విమర్శించారు. భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేస్తామని.. రోడ్లను ఎక్కడికక్కడే త్రొవ్వారని.. దీంతో మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తోందని, ఎక్కడ చూసినా మురుగు నీటి కుంటలే దర్శనమిస్తున్నట్లు ఆరోపించారు. దీంతో దోమల బెడద, డెంగ్యూ-మలేరియా విష జ్వరాలు విజృంభిస్తున్నాయని తెలిపారు. రోడ్లు ప్రగతికి చిహ్నాలు, అయితే వేంపల్లె-రాయచోటి రోడ్డును గత 3 ఏళ్ల నుంచి చేపడుతునే ఉన్నారన్నారు. ఉన్న రోడ్డును త్రవ్వారని.. కొత్త రోడ్డు పనులు నత్తనడకన సాగుతున్నాయని ఆరోపించారు. ప్రయాణికులు భూలోకంలో యమలోకం చూస్తున్నారని తులసిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో పులివెందుల సహ అన్ని నియోజకవర్గాల్లో జగన్ పార్టీని ఓడించడమే ఏకైక పరిష్కారమని తులసిరెడ్డి అన్నారు.

# మేమంతా సిద్ధం బస్సు యాత్రకు తరలి వెళ్ళిన వైఎస్ఆర్సీపీ శ్రేణులు



తొండూరు. మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన బస్సు యాత్ర కార్యక్రమంలో భాగంగా బుధవారం కార్యక్రమాన్ని విజయ వంతం చేసేందుకు వైఎస్ఆర్సీపీ శ్రేణులు పొద్దుటూరులకు తరలి వెళ్లారు. తొండూరు మండలంలోని తేలూరు గ్రామ సమీపంలో ఉన్న బివి ఎస్సార్ ట్రాన్స్ పోర్ట్ అధినేత బివి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్సీపీ అభిమానులు పార్టీ శ్రేణులు కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా బివిఎస్సార్ ట్రాన్స్పోర్ట్ అధినేత సుబ్బారెడ్డి పార్టీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన బస్సు యాత్రను విజయవంతం చేసేందుకు పార్టీ కార్యకర్తలను భారీగా తరలించాలని పిలుపునిచ్చారు వందలాది మంది వైఎస్ఆర్సీపీ పార్టీ కార్యకర్తలు ప్రొద్దుటూరులో జరిగే బస్సు యాత్ర కార్యక్రమానికి తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బివిఎస్ఆర్ బ్రదర్స్, వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వఉద్యోగి మృతి చెంది దశదినకర్మ రోజుకూ అందని అంత్యక్రియల పరిహారం.

## నగదు అందజేయని డ్రాయింగ్ ఆఫీసర్ ప్రిన్సిపల్ శ్రీదేవి.

వాల్మీకిపురం, మేజర్ న్యూస్:వాయల్పాడు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో తెలుగు లెక్చరర్ గా పనిచేస్తున్న నారాయణ ఆదివారం వేకువ జామున గుండెపోటుతో మృతి చెందాడు. ఆయన మృతితో అదే కళాశాలలో డ్రాయింగ్ ఆఫీసర్ ప్రిన్సిపల్ గా విధులు నిర్వహిస్తున్న శ్రీదేవి మృతి చెందిన నారాయణ కు నివాళులర్పించారు. ప్రభుత్వం ప్రతి ఉద్యోగికి మరణించిన అనంతరం అంత్యక్రియల ఖర్చులకు గాను అందజేసే పరిహారాన్ని ఆమె దశదినకర్మ రోజుకి కూడా అందజేయకపోవడం అందర్నీ విస్మయానికి గురిచేస్తుంది. అదే రోజు వారి కుటుంబీకుల ఫోన్ నెంబర్లు సైతం సేకరించి నగదును పంపిస్తామని చెప్పారు. గురువారం రోజు మృతుని దశదినకర్మ నిర్వహిస్తున్నట్లు కుటుంబీకులు బంధువులు సహచర ఉద్యోగులు ప్రిన్సిపల్ శ్రీదేవికి చెప్పినప్పటికీ ఆమె ఇంతవరకు స్పందించకపోవడం గమనార్హం.గతంలోనూ ఏమో పని చేసిన పలు పాఠశాలల్లో ఏదో ఒక విధంగా వివాదాస్పదమవుతూ వార్తల్లోకి ఎక్కుతూ వచ్చారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి మృతుడి కుటుంబానికి ప్రభుత్వం నుండి రావాల్సిన బకాయిలను త్వరితగతిన అందేవిధంగా చర్యలు తీసుకోవాలని పలువురు ఉపాధ్యాయులు కోరుతున్నారు.

## సిద్ధం సభకు తరలిన వైఎస్ఆర్సిపి నేతలు



కలసపాడు మేజర్‌న్యూస్: బద్వేల్ నియోజకవర్గంలోని కలసపాడు మండలానికి చెందిన వైఎస్ఆర్సిపి, మండల జేఏసి కన్వీనర్ చిత్తా రాజశేఖర్ రెడ్డి, లిప్ క్యాప్ డైరెక్టర్ సగిలి సుదర్శనం, మండలాధ్యక్షులు నిర్మల నారాయణ, రాజుపాలెం గ్రామ సర్పంచ్ సుధా రామకృష్ణారెడ్డి, కొత్తకోట సహకార సంఘ అధ్యక్షుడు పెద్దిరెడ్డి పురుషోత్తం రెడ్డి, అంకన్న గారి గురివిరెడ్డి, కలసపాడు మండల వైసీపీ నాయకులులు, ప్రొద్దుటూరులో జరిగే సిద్ధం బహిరంగ సభకు బయలుదేరారు. బుధవారం సిద్ధం బహిరంగ సభకు హాజరయ్యేందుకు వెళున్న సందర్భంగా కలసపాడు మండల జేఏసీ కన్వీనర్ చిత్తా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాల్గొనే సిద్ధం బహిరంగ సభలో పాల్గొనేందుకు మండలంలోని ప్రజా ప్రతినిధులు వైసీపీ నాయకులు ఎంతో ఉత్సాహంగా కొనసాగుతున్న సభలో పాల్గొనేందుకు వెళ్తున్న వైసిపి శ్రేణులు అభిమానులు పాల్గొనడానికి వచ్చిన విషయం అందరికీ తెలిసిందే. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సిద్ధం బహిరంగ సభలో పాల్గొనే విధంగా కలసపాడు మండలం నుండి పార్టీ ముఖ్య నాయకులు. సర్పంచులు. ఎంపీటీసీలు మండల నాయకులు యువకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు ప్రొద్దుటూరు సిద్ధంసభకు బయలుదేరారు.

## మేమంతా సిద్ధం సభకు భారీగా తరలివెళ్లిన వైసీపీ శ్రేణులు



చెన్నూరు, మేజర్‌న్యూస్ : కడప జిల్లాలోని ప్రొద్దుటూరులో మేమంతా సిద్ధం పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా సీయం జగన్మోహన్ రెడ్డి చెప్పట్టిన బస్సు యాత్రలో భాగంగా మొదటి రోజు ప్రొద్దుటూరులో సీఎం జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మేమంతా సిద్ధం భారీ బహిరంగ సభకు చెన్నూరు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల నుంచి వైసీపీ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు, మహిళలు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల నుంచి వాహనాలను సభకు తరలించేందుకు ఏర్పాట్లు చేయగా ఆయా స్థానిక నాయకులు వైసీపీ జెండా ఊపి ప్రారంభించారు.

## ఓటర్లకు ఇబ్బంది లేకుండా చూడాలి



రైల్వే కోడూరు, మేజర్‌న్యూస్ : ప్రతి ఒక్క అధికారి ఎన్నికల రోజున ఓటర్లకు ఇబ్బంది లేకుండా మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేయాలని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలియజేశారు. స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో బుధవారం రైల్వే కోడూరు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సెక్టార్ అధికారి తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి మౌలిక వసతులు పరిశీలించి పోలింగ్ రోజున ఓటర్లకు ఎటువంటి సమస్యలు రాకుండా చూడాలన్నారు.

## సిద్ధం సభకు హాజరైన 16 డివిజన్ నాయకులు



కడప ఎర్రముక్కపల్లె, మేజర్‌న్యూస్: సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జిల్లాలోని ఇడుపులపాయ నుంచి ఇచ్చాపురం వరకు జరప తలపెట్టిన సిద్ధం సభకు కమలా పురం ఎమ్మెల్యే పి రవీంద్రనా థ్ రెడ్డి ఆదేశాల మేరకు 16 వ డివిజన్ ఇన్చార్జి నాగిరెడ్డి ప్రసాద్ రెడ్డి ఆద్వర్యంలో నగరం లోని ఆ డివిజన్ కు చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బస్సులో ప్రొద్దుటూరు సిద్ధం సభకు హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్ధం సభకు చూస్తుంటే తమ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రానున్న 2024 ఎన్నికల్లో మరోసారి ఘన విజయం సాధించబోతోందని, తిరిగి ముఖ్య మంత్రి గా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రెండోసారి కాబోతున్నారని చెప్పారు ఇందులో ఆ పార్టీ నాయకులు బండి రమణ, చందన, జ్యోతి, కానగల సుభ శంకర్, సుబ్బ రామయ్య, సుబ్బారాయుడు గోపి, కార్యకర్తలు, గృహ సారథులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీని విమర్శించే స్థాయి నీదా..

### పంజం సుకుమార్ రెడ్డి




రైల్వే కోడూరు, మేజర్‌న్యూస్ : రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని, రైల్వే కోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులను, విమర్శించే అర్హత నీకు లేదని అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండల చైర్మన్ సుకుమార్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక వైసీపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యేనీ శ్రీనివాస్ అని సంబోధించడం సబబు కాదని ఆయన అన్నారు. ముఖ్యంగా పార్లమెంటు సభ్యులు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ఎంతో రైల్వే కోడూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారని అందుకు నిదర్శనమే రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి, రెడ్డివారిపల్లి బ్రిడ్జి, ప్రొటెక్షన్ వాళ్ల, చిట్వేలి కోడూరు డబల్ రోడ్డు, ఇవన్నీ అభివృద్ధి పనులు కాదా మీకు కనిపించవా అని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రైల్వేకోడూరు నియోజకవర్గం కరోనా సమయంలో కూడా బ్రోకరేజ్ లేకుండా వారు వారి ఖాతాలో నగదు వేయడం మీకు కనిపించదు. కేవలం బూటకపు మాటలతో కాలయాపన చేయడం మీకే చెల్లు అని అన్నారు. రెండు రాష్ట్రాలకు సీఈఓ గా పని చేస్తూ పూర్తిస్థాయిలో విజ్ఞత లేకుండా మాట్లాడడం మీ అవివేకతనానికి నిదర్శనమని అన్నారు. ఉమ్మడి అభ్యర్థిగా మీరు ఎన్నికై ప్రజా క్షేత్రంలో తేల్చుకుందామని ఆయన అన్నారు. ముఖ్యంగా కేంద్రంలో ఉన్నది మీ ప్రభుత్వం కాదా మీరు ఎంతవరకు నిధులు తెచ్చి అభివృద్ధి చేశారు ఎంతమందికి రైల్వే కోడూరు నియోజకవర్గంలో మీరు ఉద్యోగాలు ఇచ్చారు అని ఆయన డిమాండ్ చేశారు. కేఏ పాల్కు మీకు తేడా లేకుండా పోయిందని ఆయన తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఎంపీపీ రామిరెడ్డి ద్వజ రెడ్డి, సిహెచ్ రమేష్, చెవ్వ శ్రీనివాసులరెడ్డి, రామకృష్ణ, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## పుట్టా సుధాకర్ యాదవ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలంటూ ప్రచారం

### పట్టణ ప్రధాన కార్యదర్శి రాకెట్ రఫీ



మైదుకూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం జాతీయ పార్టీ పిలుపు మేరకు మైదుకూరు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి టిటిడి మాజీ చైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్ గారి ఆదేశాలతో శంఖారావం కార్యక్రమంలో భాగంగా మైదుకూరు మున్సిపాలిటీ పట్టణ ప్రధాన కార్యదర్శి రాకెట్ రఫీ మరియు బూత్ ఇన్‌చార్జ్ కాసింపీరా, సీనియర్ నాయకులు రామారావు, మెడికల్ షరీఫ్, హైదర్ అధ్వర్యంలో 103 బూత్ నందు డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించి వార్డ్ ప్రజలతో మమేకమైయి చంద్రబాబు గారి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించి, మైదుకూరు నియోజకవర్గానికి అభివృద్ధి చేసిన నేత రాబోవు కాలంలో మైదుకూరుని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించే నాయకుడు పుట్టా సుధాకర్ యాదవ్ గారి సైకిల్ గుర్తుపై ఓటు వేసి వేయించి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు ఫారుక్ దాదా, తదితర నాయకులు, కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## ఆర్టిఫిషల్ ఇంటలిజెన్సుతో ఉద్యోగావకాశాలు

### మిట్స్ కళాశాలలో జాతీయ స్థాయి టెక్నికల్ సింపోసియం



కురబలకోట,మేజర్ న్యూస్ : మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్) విభాగం వారు బుధవారం జాతీయ స్థాయిలో టెక్నికల్ సింపోసియంను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ టి.సి.ఎస్ కంపెనీ హైదరాబాద్ రీజియన్ హెడ్ రిచర్డ్ కింగ్ ఛత్రగడ్డ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు టెక్నాలజీపై దినదినాభివృద్ధి గురించి తెలుసుకోవాలన్నారు.నూతన టెక్నాలజీలో ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ దినదినాభివృద్ధి చెందుతున్నదని విద్యార్థులకు ఉద్యోగావకాశాలు మెరుగుగా ఉన్నాయన్నారు.ఇప్పటికే మన దైనందిన జీవితంలోకి ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ వచ్చేసింది.తెల్లారి లేచిన దగ్గర నుంచి..రాత్రి పడుకునే దాకా అడుగడుగునా అది మన వెన్నంటే ఉంటోందన్నారు.విద్య నుంచి వైద్యం దాకా,వ్యాపారం నుంచి వ్యవసాయం దాకా ఇప్పుడు ఏఐ ప్రమేయం లేని రంగం లేదంటే నమ్మాల్సిందేనన్నారు.గూగుల్ అసిస్టెంట్,అమెజాన్ అలెక్సా వంటి ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ ఆధారిత ఎలక్ట్రానిక్ వస్తువులు మనలోకి వచ్చేశాయి. రిమైండర్లను సెట్ చేయడం,సందేశాలను పంపడం నుంచీ,మ్యూజిక్ ప్లే చేయడం,స్మార్ట్ హోమ్ పరికరాలను నియంత్రించడం వరకూ అనేక రకాల పనులను ఏఐ ద్వారా చేయగలమనే విషయాన్నీ అందరం తెలుసుకోవాలన్నారు.మనిషి తన ఆలోచనతో,తనకన్నా బలమైన యంత్రాలను ఎన్నింటినో సృష్టించాడు.సృష్టిస్తూనే ఉన్నాడు.అయితే వాటిని నడపడానికి చేయడానికి మనిషి ఉండాల్సిందే.ఎందుకంటే వాటికి ఆలోచనా శక్తి లేదన్నారు. అందుకే స్వయంగా ఆలోచించగలిగే యంత్రాన్ని తయారు చేస్తే మరింత సమర్థంగా పనులు పూర్తిచేయొచ్చంటూ మొదలు పెట్టిన పరిశోధనలు చివరకు ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ ని సృష్టించాయని ఆయన అన్నారు.కావున విద్యార్థులు మరింత ఆలోచనలతో నూతన పరిశోధనలు చేయాలనీ ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ చొక్కనాదన్, డీన్ కంప్యూటర్ సైన్స్ గౌతమ్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులను తనిఖీ చేసిన ఎంపీడీవో ప్రభాకర్



రామాపురం మేజర్‌న్యూస్: మండలంలోని కసిరెడ్డి గారి పల్లి పంచాయతీలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను బుధవారం ఎంపీడీవో ప్రభాకర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుద్ధమల్ల గ్రామం మినహా మిగిలిన 12 గ్రామాల్లో ఉపాధి పనులు జరుగుతున్నాయని ఆయన అన్నారు. ఉపాధి పనులు డంపింగ్ యార్డ్ చెరువులో పూడికతీత పనులు చేస్తున్నారని కూలీలు కు రోజువారి దినకూలీ కనీసం రూ 272 వచ్చేటట్లు పనులు చేయాలన్నారు. కూలీలు ఉదయం 5:30 నుంచి 10:30 వరకు పనులు చేయాలన్నారు .పనుల్లో కూడా నాణ్యత వచ్చే విధంగా ఫీల్డ్ సిబ్బందికి ఆయన సూచించారు. కూలీలు ప్రస్తుతం 1050 మంది మండల వ్యాప్తంగా ఉపాధి కూలీ పనులు చేస్తున్నారని ఆయన అన్నారు. ఉపాధి పనులు కావాల్సిన లబ్బిదారులు దరఖాస్తు చేసుకుంటే వెంటనే పనులు ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ సురేంద్ర నాథ్ రెడ్డి. టీఏలు. ఫీల్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

## మేమంతా సిద్ధం యాత్రలో అకేపాటి
### జగన్ రోడ్ షోలో పాల్గొన్న నేతలు



రాజంపేట మేజర్‌న్యూస్ : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బుధవారం ప్రారంభించిన మేమంతా సిద్ధం యాత్రలో భాగంగా జిల్లా పరిషత్ చైర్మన్, రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అకేపాటి అమర్ నాథ్ రెడ్డి పాల్గొన్నారు.ఇడుపులపాయలోని వైయస్సార్ ఘాట్ వద్ద దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డికి నివాళులు అర్పించి, సర్వ మత ప్రార్ధనలు నిర్వహించిన అనంతరం ప్రారంభించిన వైయస్ జగన్ రోడ్ షోలో జిల్లా పరిషత్ చైర్మన్ అకేపాటి అమర్ నాథ్ రెడ్డి , పార్లమెంటు సభ్యులు పెద్ది రెడ్డి మిథున్ రెడ్డి,రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథ్ రెడ్డి, ఏపీ శాసన మండలి డిప్యూటీ చైర్మన్ జకియా ఖనం, ఎమ్మెల్సీలు రామచంద్ర రెడ్డి, రమేష్ యాదవ్, ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి, ఎమ్మెల్యే రవీందర్ రెడ్డి, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తదితర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## బి. కొత్తకోట జడ్పీ హైస్కూల్ ను తనిఖీ చేసిన ఆర్జేడీ రాఘవరెడ్డి...



బి.కొత్తకోట, మేజర్‌న్యూస్: బి. కొత్తకోట నగర పంచాయతీలోని బాలుర జడ్పీ హై స్కూల్ ను కడప ఆర్జేడీ రాఘవరెడ్డి తనిఖీ చేశారు. బుధవారం బాలుర జడ్పీ హైస్కూల్లో 3, 4, 5, తరగతి విద్యార్థుల వర్క్ బుక్కులు, నోట్ బుక్ లను పరిశీలించారు. ఉపాధ్యాయులకు బోధన అంశాలపై పలు సూచనలు ఇచ్చారు. అనంతరం మండల విద్యా వనరుల కేంద్రాన్ని సందర్శించి, రికార్డులను పరిశీలించి సంతృప్తం వ్యక్తం చేశారు. అలాగే బుధవారం ఉదయం పెద్దతిప్ప సముద్రం మండలంలో రోడ్డు ప్రమాదానికి గురైన పదవ తరగతి విద్యార్థి శ్రీ సాయి చరణ్ తేజ్ మృతిపై ఆరా తీశారు. ఆయన వెంట ఉపాధ్యాయులు ఉన్నారు.

## 'మేమంతా సిద్ధం' సభకు భారీగా తరలి వెళ్లిన జనం



అట్లూరు, మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు , సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మేమంతా సిద్ధం పేరుతో బస్సు యాత్ర చేపట్టారు అందులో భాగంగా కడప జిల్లా పొద్దుటూరు లో బుధవారం సాయంత్రం నిర్వహిస్తున్న మేమంతా సిద్ధం సభకు అట్లూరు మండల వైసిపి కన్వీనర్ ముడమాల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామపంచాయతీల నుండి భారీ ఎత్తున నాయకులు, ప్రజలు వైసిపి కార్యకర్తలు ,మహిళలు బస్సులలో తరలి వెళ్లారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు రాష్ట్రంలో ప్రతి ఒక్క కుటుంబానికి లబ్ధి చేకూరాయని రాష్ట్రంలో ప్రతి ఒక్క పేదకుటుంబం ఎంతో సంతోషంగా ఉన్నారని దేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయని, విధంగా, చెప్పని విధంగా మీ కుటుంబంలో మీకు మేలు జరిగి ఉంటేనే నాకు ఓటు వేయండి నన్ను గెలిపించండి అని చెప్పగలిగే ఏకైక ముఖ్యమంత్రి ఒక్క వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని అందువల్ల మనమందరం కచ్చితంగా ప్రతి ఒక్కరు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో భారీ మెజార్టీతో అత్యధిక సీట్లతో మరోసారి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వెంకటసుబ్బారెడ్డి , కల్లూరు మునెయ్య, కడప జిల్లా జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు బుర్రి రాజగోపాలయ్య , రామిరెడ్డి, శివారెడ్డి, మునిరెడ్డి, పెంచలయ్య, పామిలేటి, వైసిపి కార్యకర్తలు , నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## మస్టర్ పాయింట్ ను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్



పులివెందుల టౌన్. మేజర్‌న్యూస్: పులివెందుల మున్సిపల్ కమిషనర్ రమణా రెడ్డి' బుధవారం స్థానిక మున్సిపల్ ఆఫీస్ నందు ఉదయం నీటి సరఫరా, వీధి లైట్ల కు సంబంధించిన మున్సిపల్ కార్మికుల మస్టర్ని పరిశీలించి పట్టణము నందు నీటి సరఫరా సజావుగా ఉండేలా చర్యలు తీసుకోవాలని వార్డు ఆమెనిటీ సెక్రటరీ లకు, ఫిట్టర్స్, ఏఈ లకు ఆదేశించడమైనది. ఆ తరువాత స్థానిక రోటరీ పురం నందు నీటి పంపింగ్ మోటార్ సమస్యని విచారించి ఆ సమస్యని పరిష్కరించాలని ఎంఈ కి తెలపటం జరిగినది. అనంతరం సీయోన్ పురం నందు పైప్ లైన్ లీకేజీ ని పరిశీలించి ఆ సమస్యని త్వరలోనే పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలియచేయటం జరిగినది. అనంతరం చెన్నా రెడ్డి కాలనీ లోని నీటి పైప్ సమస్యని పరిశీలించటం జరిగినది. ఈ కార్యక్రమంలో టీపీఓ అజయ్ సార్, ఎంఈఈ చిదానంద్ సార్, ఏఈ లు పవన్, లోకేష్, ఎకనాథ్ సార్ లు మరియు సిబ్బంది పాల్గొనటం జరిగినది. అనంతరం సచివాలయ తనిఖీ లలో భాగంగా స్థానిక వెలమవారి పల్లె సచివాలయం నందు సచివాలయ సిబ్బంది హాజరు ని తనిఖీ చేసి ఎలక్షన్ కి సంబంధించి బి.యల్.ఓ లను సమాచారం సేకరించటం జరిగినది. అనంతరం స్థానిక భాకరాపురం, యూపీహెచ్సి నందు ఎస్.బి.ఐ కాలనీ సచివాలయ పరిధి లోని 'ఆరోగ్య సురక్ష' కార్యక్రమాన్ని పర్యవేక్షించటం జరిగినది.

## బి. కొత్తకోటలో మూడులక్షల నగదు సీజ్...

బి.కొత్తకోట, మేజర్‌న్యూస్: బి. కొత్తకోట మండలంలో వాహనాల తనిఖీ నిర్వ హించి రూ. 3 లక్షల నగదును సీజ్ చేసినట్టు సీఐ సూర్యనారాయణ తెలిపారు. పోలీసుల కథనం మేరకు బి కొత్తకోట మండలం బీరంగి గ్రామానికి సమీపంలో వున్న తానామెట్ట పోలీస్ చెక్ పోస్ట్ వద్ద సీఐ సూర్య నారాయణ సిబ్బందితో కలిసి వాహనాలను తనిఖీలు చేపట్టారు. ఎన్నికల నిబంధనల దృష్ట్యా చేపట్టిన తనిఖీలు నిర్వహిస్తుండగా బెంగళూరు నుంచి బి. కొత్తకోటకు ఎలాంటి రసీదులు లేకుండా కారులో తీసుకుని వస్తున్న రూ.3లక్షల నగదును స్వాధీనం చేసుకుని విచారణ అనంతరం ఎలాంటి రసీ దులు లేకపోవడంతో సీజ్ చేశామని సీఐ తెలిపారు. పట్టుబడిన నగదును ఆర్వో ఉత్తర్వుల మేరకు రాయచోటి ట్రెజరీలో జమ చేసామని సీఐ సూర్య నారాయణ తెలిపారు.

## అన్నమయ్య జిల్లా మదనపల్లె ?

మొదటిపేజీ తరువాయి









ఇందులో భాగంగా మదనపల్లి అభ్యర్థి షాజహాన్ బాషా మాట్లాడుతూ వైసిపి పాలనలో మదనపల్లి నియోజకవర్గం అభివృద్ధి కుంటుపడిందన్నారు. ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిది మదనపల్లిపై కపట ప్రేమ చూపిస్తున్నారన్నారు. తనకు మరో అవకాశం కల్పిస్తే మదనపల్లి నియోజకవర్గ అభివృద్ధి రూపు రూపురేఖలు మారుస్తానన్నారు. చిప్పిలి సమ్మర్ స్టోరేజ్ పూర్తి చేసి మదనపల్లికి నీటి ఎద్దడిని నివారిస్తామన్నారు. షాదీ మహాల్ నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. వైకాపా నాయకులు మాటలు ముస్లిం మైనార్టీలు నమ్మే పరిస్థితి లేదన్నారు. 47 రోజుల తర్వాత వైకాపా పతనం తప్పదన్నారు. మదనపల్లి నియోజకవర్గంలో నలుమూలల నుండి తరలివచ్చిన టిడిపి, జనసేన, బిజెపి శ్రేణులతో బెంగళూరు బస్టాండు జనసంద్రంగా మారింది.

## షాలోమ్ మిషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు




కడప కల్చరల్, మేజర్‌న్యూస్ :వేసవి లో ప్రజల దాహార్తిని తీర్చడం పుణ్య కార్యమని, పరిశుద్ధాత్మ పరిచర్యల చర్చి పాస్టర్ పి.జోయెల్ భరత్ కుమార్ అన్నారు. బుధవారం స్థానిక రాజారెడ్డి వీధిలో ఉన్న షాలోమ్ మిషన్ బుక్ షాప్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని భరత్ కుమార్ దంపతులు ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నేనిచ్చు నీళ్లు తాగినవాడు ఎన్నటికీ దప్పికొనడని బైబిల్లో ఏసుక్రీస్తు చెప్పిన మాటలను ఆయన గుర్తు చేశారు ఈ మిషన్ ద్వారా ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సామాజిక సేవలు చేయడం అభినందనీయ మన్నారు ప్రతి ఒక్కరూ సహోదర ప్రేమ కలిగి జీవించాలని హితవు పలికారు అనంతరం ఆ మిషన్ అధ్యక్షులు పి గుర్రప్ప (స్వామి దాసు) కార్యదర్శి డి.వి.ప్రసాద్‌లు మాట్లాడుతూ అనాధలైన పేదలకు పోషణకు సహకరించడం, మెడికల్ క్యాంపులు నిర్వహించడం, వయోజన విద్య ప్రోగ్రామ్స్ నిర్వహించడం తోపాటు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతోందని చెప్పారు. తమకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఇందులో పాస్టర్లు ఎం అబ్రహాం,శేషం ప్రసాద్, డేనియల్ డేవిడ్ థియోఫిలస్ , నెల్సన్ విజయ కుమార్ జర్నలిస్టు ప్రసన్న కుమార్, మేరీ రాణి, షాలోమ్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం మైనార్టీ ఓట్లు అడిగే నైతికహక్కు టిడిపి, వైసీపీలకి లేదు

**ముస్లింలను మభ్యపెట్టడానికి టిడిపి అధినేత మదనపల్లి పర్యటన**
**మదనపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్**



మదనపల్లె, మేజర్‌న్యూస్: కేంద్రంలోని బిజెపితో అంటకాగుతున్న టిడిపి, జనసేన, వైసీపీలకు ముస్లిం మైనార్టీల ఓట్లు అడిగే నైతికహక్కు లేదని మదనపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆపార్టీ నాయకులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్.రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ గతంలో ముస్లింల హక్కులకు భంగం కలిగించే ఎన్.ఆర్.సి,సిఏఏ చట్టాలను బిజెపి ప్రభుత్వం తీసుకొస్తే అప్పట్లో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు, ఆ పార్టీ నాయకులు వాటిని నల్లచట్టాలుగా అభివర్ణించి, సదరు చట్టాలను రద్దు చేయాలని నిరసనలు తెలిపిన విషయాన్ని గుర్తుచేశారు. ఇకపోతే బుధవారం మదనపల్లి పట్టణంలోని బెంగళూరు బస్టాండులో ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొని, ప్రజాగళం బహిరంగ సభలో పాల్గొనడం ముస్లిం మైనార్టీలను మభ్యపెట్టడానికేనని స్పష్టం చేశారు.ఆయన మదనపల్లి పర్యటన ఆంతర్యమేమిటొనని సందేహం వ్యక్తం చేశారు.కేవలం స్వార్థ ప్రయోజనాల కోసమే చంద్రబాబు నాయుడు ముస్లిం మైనార్టీలను పావులుగా వాడుకుంటున్నారన్నారు, ఆయన ఎన్డీఏ కూటమికి మద్దతు తెలపడం పెద్ద తప్పిదమన్నారు. తన తండ్రి స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ముస్లిం మైనార్టీలకు ఎంతో మేలు చేశారని,అయితే ఆయన తనయుడు ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముస్లింల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. టిడిపి,వైసిపి,జనసేనలకు ఓటు వేస్తే బిజెపికి వేసినట్లేనని ఆయన స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు మేలు జర గాలంటే రాహుల్ గాంధీ ప్రధాని కావాలన్నారు.ఇప్పటికైనా ముస్లిం మైనా ర్టీలు, ప్రజలు ఆలోచించి కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని ఉన్నారు. అనం తరం డాక్టర్ ఎస్.కే.బాషా,సురేంద్ర రెడ్డిలు మాట్లాడుతూ కేవలం స్వార్థ ప్రయోజనాల కోసమే చంద్రబాబు బిజెపితో పొత్తు పెట్టుకున్నారని,అప్పుడు నల్ల చట్టాలుగా ఉన్న ఎన్.ఆర్.సీ,సీఏఏలు ఇప్పుడు తెల్ల చట్టాలుగా ఎలా మారాయని సూటిగా ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కే. బాషా, రూరల్ మండల అధ్యక్షుడు సురేంద్ర రెడ్డి,మండల మహిళా అధ్యక్షురాలు ఆయేషా,పట్టణ మహిళా అధ్యక్షురాలు ఈశ్వరమ్మ,జిల్లా నాయకులు చలపతి, సమీర్, పాలేటి, మహబూబ్ పీర్, సీనియర్ నాయకులు మస్తాన్, అమీర్ జాన్, మహమ్మద్ అలీ, నాగరాజ, శరత్ కుమార్ రెడ్డి, అన్వర్, సయ్యద్, ఖాసీం, సోను, విజయ్ కుమార్, షమి, రిజ్వానా, ప్రమీల, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫీజుల పేరుతో విద్యార్థులను పీడిస్తున్న విద్యాసంస్థలను బహిష్కరించండి

**పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి జి.శ్రీనాథ్ యాదవ్**




కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు అవగాహన, ర్యాంకులు, ఫీజుల పేరుతో విద్యార్థులను పీడిస్తూ శవాలుగా మారుస్తున్న నారాయణ,శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్చద్దని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి జి.శ్రీనాథ్ యాదవ్ అన్నారు(పిడిఎస్ యు) ఆధ్వర్యంలో పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద బుధవారం వారు వివిధ పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థు లను కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జి. శ్రీనాథ్ యాదవ్ మాట్లాడుతూ నారాయణ శ్రీచైతన్య కళాశాలలో ప్రతి ఏటా 90 నుండి 100 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకుంటున్నారని కార్పొరేట్ పేరుతో లక్షలాది రూపాయలు వసూలు చేయడమే దీనికి కారణమన్నారు. కళాశాలలో ఎంపీసీ బైపీసీ విద్యార్థులకు ఎలాంటి ల్యాబ్స్, ప్రాక్టికల్స్ ఉండవని కేవలం విద్యార్థులతో బట్టీ కొట్టించడంతోనే సరి పెట్టుకుంటు న్నారని, దీని వలన రోజుకు16 గంటలు బట్టీ చదువులు చదవలేక నిద్ర కరువై మానసిక ప్రశాంతత లేక హింస భరించలేక బలవన్మరణాలకు ఒత్తిడితోనే విద్యార్థులు ఆత్మహత్యలు చేసు కుంటున్నారని ఆరోపించారు. విద్యార్థులే లేఖలో స్వయం గా ఒత్తిడి తోనే చనిపోతున్నట్లు రాసినా పోలీసు యంత్రాంగం,పాలక ప్రభుత్వాలు ఎలాంటి చర్యలు తీసు కోకపోవడం బాధాకరమన్నారు. కార్పొరేట్ విద్యా సంస్థలైన నారాయణ శ్రీచైతన్య కళాశాలలో సొంతంగా గృహాలు ఏర్పాటు చేసుకుని ఏటా కోట్లాది రూపాయలు అక్రమాలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు ఇంటర్ అధికారులు మాత్రం ప్రేక్షక పాత్రలో ఉంటున్నారని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు నగర నాయకులు మనోజ్, విగ్నేష్, శ్రీనివాసులు రెడ్డి, అల్లాభాషా తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్లకు అవగాహన సదస్సు




చిన్నమండెం మేజర్‌న్యూస్: తినమండి మండలంలోని 13 గ్రామపంచాయతీలో గల ఓటర్లందరికి ఒక్కొక్క రోజు ఒక గ్రామంలో చొప్పున ఓటు గురించి అవగాహన సదస్సు ఏర్పాటు చేసి గ్రామంలో ప్రచారం చేస్తున్నట్లు అనిల్ గారు తెలిపారు ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటును ఎలా సద్వినియోగం చేసుకోవాలి ఓటు హక్కు లేనటువంటి 18 సంవత్సరాల నుండి వారు ఏప్రిల్ 15వ తేదీ వరకు ఓటు హక్కు కలుగజేసుకోవాలని ఈ సదస్సులో అవగాహన కల్పించడం జరిగినట్లు ఆయన తెలిపారు మంగళవారం దేవుడి పల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి ఈ కార్యక్రమాన్ని తలపెట్టారు ఈ అవగాహన సదస్సులో ఆ ఇల్లాడితోపాటు ఈవోపీఆర్డీ సచివాలయ సిబ్బంది అంగన్వాడీ వర్కర్లు డ్వాక్రా మహిళలు డ్వాక్రా సూపర్వైజర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి సమస్యపై స్పందించిన ఎంపీడీవో

సిద్దవటం, మేజర్‌న్యూస్ : సిద్దవటం మండలం మాధవరం మేజర్ గ్రామపంచాయతీ భద్రాద్రి బావ నారాయణ స్వామి వీధిలో మంచినీటి సమస్యపై మండల అభివృద్ధి అధికారి ఉమామహేశ్వరరావు స్పందించారు. గ్రామ పంచాయతీ సెక్రెటరీ లక్ష్మీ నరసయ్య తో కలిసి ఆ ప్రాంతంలో పర్యటించి నీటి సమస్యపై మహిళలతో మాట్లాడి వివరాలు సేకరించారు. నీటి సమస్య లేకుండా వెంటనే చర్యలు చేపడతామని, సమస్య ఉన్న చోట వేగవంతంగా పరిష్కార మార్గాన్ని ఏర్పాటు చేస్తామని ఆయన తెలియజేశారు.

## హస్త కళల బొమ్మల విద్యార్థుల ప్రదర్శన



వీరపునాయినిపల్లె, మేజర్‌న్యూస్ : మండలంలోని పాయసంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హస్తకళలను ప్రోత్సహిస్తూ పాఠశాల విద్యార్థులు తయారుచేసిన మట్టి బొమ్మలు, కాగితపు బొమ్మల ప్రదర్శనను నిర్వహించినట్లు జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు మరియు పాఠశాల హిందీ ఉపాధ్యాయులు దరియా సుజన్ కుమార్ తెలిపారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు రాష్ట్ర ఫిజికల్ సైన్స్ రిసోర్స్ పర్సన్ కృష్ణ కిషోర్ మాట్లాడుతూ ప్రజలు హస్తకళల పట్ల అవగాహన కలిగి హస్తకళ కళాకారులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ప్రసిద్ధి చెందిన కొండపల్లి చెక్క బొమ్మలు, లేపాక్షి కళలను గూర్చి ఆయన విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులు తయారుచేసిన బొమ్మలను ఆయన ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి తిలకించి విద్యార్థులను అభినందించారు. హిందీ ఉపాధ్యాయుడు సుజన్ కుమార్ మాట్లాడుతూ 'కొండపల్లి కి యాత్ర' అనే పాఠం ద్వారా విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్‌లోని హస్తకళ కళాకారులను గురించి అవగాహన కలిగించామని అన్నారు. కడప జిల్లాలో హస్తకళలకు సంబంధించి వనిపెంట గ్రామంలో కాంస్య, ఇత్తడి సామాన్లు తయారుచేసుకుని కళాకారుల కుటుంబాలు జీవనోపాధిగా చేసుకొని ఇప్పటికీ జీవిస్తూ జిల్లా హస్తకళల కళాకారులుగా గుర్తింపు పొందారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుజాతమ్మ, ఆదినారాయణ, జయ రానమ్మ, రాజశేఖర్, మాధవి, నరేంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి



పెద్దతిప్పసముద్రం, మేజర్‌న్యూస్ : పెద్దతిప్ప సముద్రం మండలం కుమ్మరపల్లి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో విద్యార్థి శ్రీ సాయి చరణ్ తేజ్ మృతి చెందగా, మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు కథనం మేరకు... పెద్ద తిప్పు సముద్రం మండలం పోతుపేట గ్రామానికి చెందిన హెడ్ కానిస్టేబుల్ రమణ కుమారుడు శ్రీ సాయి చరణ్ తేజ్ (15 )పదవ తరగతి చదువుతున్నాడు. బుధవారం ఉదయం సాయిచరణ్ తేజ్ స్నేహితుడు వెంకటేష్ తండ్రికి భోజనం ఇచ్చేందుకు ఇద్దరు ద్విచక్ర వాహనంలో పులికల్లుకు బయలుదేరారు. మండలంలోని కాట్నగల్లు గ్రామానికి చెందిన శ్యామ్, నరసింహులు, ద్విచక్ర వాహనంలో పెద్దతిప్ప సముద్రంకు వస్తుండగా కుమ్మరపల్లి సమీపంలో ఎదురెదురుగా ద్విచక్ర వాహనాలు ఢీకొని కింద పడ్డారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన శ్రీ సాయి చరణ్ తేజ్ ను 108 వాహనంలో బి. కొత్తకోట ప్రభుత్వాసుపత్రికి తరలించి, వైద్య చికిత్సలు అందించారు. మెరుగైన వైద్య చికిత్సల కోసం మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో సాయి చరణ్ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. సాయి చరణ్ తేజ్ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ గోపాల్ నాయక్ తెలిపారు.

## 31న సివిల్ సర్వీసెస్ ఉచిత మాక్ టెస్టు

ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: జనవిజ్ఞాన వేదిక, శంకర్ ఐ.ఏ.ఎస్ సంయుక్తంగా యు.పి.యస్.సి సివిల్ సర్వీసెస్ ఉచిత మాక్ టెస్టు ను మార్చి 31వ తేదీ ఉదయం10 గంటలకు నిర్వహిస్తున్నట్లు జెవివి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డా. శివారెడ్డి, సునీత తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోనే అత్యున్నతమైన సర్వీసెస్ అయిన ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ ఓఎస్‌లకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులకు ఈ మాక్ టెస్టులు ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. ఈ మాక్ టెస్టు రాయాలని అనుకున్న వారు 8897005152 నెంబర్ కి ఫోన్ చేసి తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి స్థానిక సందిని క్లాత్ మార్కెట్ నందు గల జెవివి కార్యాలయంలో మాక్ టెస్టు ఉంటుందని అన్నారు.

# క్రమమట్టి తవ్వకాలకు నిలయంగా కనుమలోపల్లి

**రాత్రి వేళలో గుట్టు చప్పుడు కాకుండా యదేచ్చగా తవ్వకాలు**



సిద్దవటం, మేజర్‌న్యూస్ : సిద్దవటం మండలం కనుమలోపల్లి రెవిన్యూ పొలం సర్వేనెంబర్ 66/సి కడప చెన్నై నేషనల్ హైవే పక్కన రాత్రి వేళల్లో యదేచ్ఛగా జెసిబి యంత్రాలతో టిప్పర్లతో మట్టి తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అక్రమార్కులపై రెవిన్యూ యంత్రాంగం తవ్వకాలు జరగకుండా జెసిబి యంత్రంతో మట్టి తవ్వకాలు జరిగే ప్రాంతంలో అడ్డుకట్ట వేసినా మట్టి అక్రమార్కులు తొలగించారు. పెద్దపల్లి గ్రామపంచాయతీ వీఆర్వో పిసి నాని ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక వీఆర్వో మాట్లాడుతూ రాత్రి వేళల్లో అక్రమార్కులు మట్టి తరలించకుండా మాపై అధికారులు ఆదేశాల ప్రకారం మంగళవారం సాయంత్రం జెసిబి యంత్రంతో మట్టి తరలించే వాహనాలు వెళ్లకుండా కాలువ తీశామని, మట్టి తరలించే అక్రమార్కులు కాలువ పూడ్చి వేయడం తగదని, రాత్రి వేళలో మట్టి తవ్వకాలు జరిపితే వాహనాలు సీజ్ చేస్తామని అన్నారు. రాత్రి వేళలో ఈ ప్రాంతంలో తవ్వకాలు జరగకుండా పూర్తిగా నిఘా ఏర్పాటు చేశామని తెలియజేశారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం



రాజంపేట, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని ఊటుకూరు సమీపంలో గల అశోక్ గార్డెన్స్ వద్ద జాతీయ రహదారిపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం పాలయ్యాడు.వారి బంధువులు తెలిపిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. వత్తలూరు వడ్డీ పల్లెకు చెందిన బుర్రు హరి (24) చిట్వేలి మండలం వడ్డీ పల్లెకు చెందిన శ్రీలేఖతో సుమారు ఐదు నెలల క్రితం వివాహం జరిగినట్లు తెలిసింది. అయితే భార్య భర్తలు ఇరువురు బుధవారం చిట్వేలుకు వెళ్లి ద్విచక్ర వాహనంపై తిరిగి వస్తుండగా అశోక్ గార్డెన్స్ వద్ద జాతీయ రహదారిలో వాహనం అదుపు తప్పి ఎదురుగా వస్తున్న లారీని ఢీకొనడంతో యువకుడు అక్కడికక్కడే మృతి చెందగా అతని భార్య శ్రీలేఖకు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు రాజంపేటలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వివాహమైన ఐదు నెలలకే రోడ్డు ప్రమాదం రూపంలో భర్త దూరం కావడంతో శ్రీలేఖ, మృతుడి బంధువులు బోరున విలపించడంతో ఆసుపత్రి వద్ద రోదనలు మిన్నంటాయి.

## ప్రశాంతంగా ముగిసిన మల్లురమ్మ జాతర



చిన్నమండెం మేజర్‌న్యూస్ : చిన్నమండెం మండలంలోని మల్లూరు గ్రామ పంచాయతీలో మంగళవారం సాయంత్రంతో మల్లూరు జాతర అంగరంగ వైభవంగా పోలీస్ బందోబస్తు మధ్య ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రశాంతమైన వాతావరణముతో జాతర ముగిసినట్లు అధికారులు తెలిపారు. ఈ మల్లురమ్మ జాతరకు మొక్కుబడిదారులు 25 చాందిని బండ్లు అంగరంగ వైభవంగా అమ్మవారికి గుడి చుట్టూ తిప్పి తమ మొక్కుబడును తీర్చుకున్నారు. చాందిని బండ్ల వెంట పలు రకాల కోలాటాలు భజనలు, చెక్కభజనలు కూడా డ్రమ్స్ అంగరంగ వైభవంగా లైటింగ్స్ బాణాసంచాలతో విద్యుత్ దీపాలతో అలంకరించుకొని అమ్మవారికి చెల్లించినట్లు తెలిపారు. జాతరకు అన్నమయ్య కడప జిల్లాల నుంచే కాకుండా మదనపల్లె బెంగుళూరు పట్టణ ప్రాంతాల నుంచి కూడా అనేక జనాలు వచ్చి కూడా తీర్చుకొని అమ్మవారికి ప్రాణాలు సమర్పించి బలి పిల్లలను ఆరతి ఇచ్చి వచ్చినటువంటి బంధువులకు ఇందు భోజన భోజన సౌకర్యాలు కల్పించడం జరిగినట్లు గ్రామస్తులు తెలిపారు.

## ఘనంగా క్రైస్తవ పవిత్ర పాస్కా వార సాంగ్యములు

**రెవ ఫాదర్ గుడిమే దేవ సహాయం**



కడప కల్చరల్, మేజర్‌న్యూస్ గత 27 నుంచి తపస్కాలది నాల (దుఃఖ దినాలు) లోని చివరిరోజుల్లో ప్రవేశించనున్నామని, నేటి నుంచి మూడు రోజులు అత్యంత పవిత్రమైన దినాలుగా క్రైస్తవులు పాటిస్తారని మాసాపేట విచారణ గురువు రెవ గుడిమె దేవ సహాయం అన్నారు. బుధవారం సెయింట్ జాన్స్ చర్చిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాస్కా పవిత్ర వార సాంగ్యముల గురించి మాట్లాడారు ఈ తపస్కాలంలో రెట్టింపు విశ్వాస ముతో, ఎడతెగని ప్రార్థనతోపాటు దాన ధర్మాలు చేస్తూ ఉపవాసం ఉంటూ దేవునికి అత్యంత దగ్గరగా జీవించాలని హితవు పలికారు ,పాస్కా పవిత్ర వారంలోని పరిశుద్ధ సాంగ్యాములు ఈ రోజు నుంచి ప్రారంభం అయ్యాయని చెప్పారు క్రైస్తవ విశ్వాసులు ఆనాడు క్రీస్తు ప్రభువు అనుభవించిన శ్రమలకు సాక్షిగా నిలిచేలా పవిత్ర సాంగ్యాములలో పాల్గొనాలని పాదర్ దేవ సహాయం అందరినీ ఆహ్వానించారు. నేడు పవిత్ర గురువారం, 12 మంది శిష్యుల పాదాలు కడుగుట, కడరాత్రి భోజనం, దివ్య సత్ప్రసాద స్థాపన, అర్ధరాత్రి 12 గంటల వరకు పరిశుద్ధ ఆరాధన నిర్వహించబడ తాయన్నారు పవిత్ర శుభ శుక్రవారం (గుడ్ ఫ్రైడే)ను పురస్కరించుకొని అంతోని నగర్ నుండి (మాసాపేట సర్కిల్) వరకు క్రీస్తు ప్రభువు14 గట్టాల కల్వరి యాత్ర (నాటక రూపంలో) శ్రమల పాటు చరిత్రను అనంతరం స్లీవ ముద్దు కొనుట లాంటి కార్యక్రమాల లో పాల్గొని కరుణామయుడు మనకోసం పడిన శ్రమల చరిత్రలో ప్రత్యక్షగా పాల్గొనాలని ఆయన కోరారు పవిత్ర శనివారం, అర్ధరాత్రి పాస్కా జాగరణ, క్రీస్తు పునరుద్ధాన దివ్యబలి పూజ జరుగుతుందన్నారు.పవిత్ర ఆదివారం, క్రీస్తు పునరుద్ధాన మహోత్సవం జరగనుం దని ఆన్ని కార్యక్రమాలలో క్రైస్తవ విశ్వాసులు పాల్గొని క్రీస్తుఉత్థాన దీవెనలు పొందువాలనిదరికీ, ముందస్తు క్రీస్తు పునరుద్ధాన శుభాకాంక్షలు తెలిపారు.

## పేద విద్యార్థులకు ఉచితంగా ఎంసెట్ కోచింగ్

**బిట్స్ కాలేజ్ చైర్మన్ భాస్కర్**



రామాపురం, మేజర్‌న్యూస్: పేద విద్యార్థులైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులకు ఉచితంగా ఎంసెట్ కోచింగ్ తో పాటు ఉచిత భోజన వసతి కల్పిస్తున్నామని బిట్స్ కళాశాల చైర్మన్ మన్నేరు భాస్కర్ అన్నారు. మండలంలోని బండపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న భాస్కర్ ఇంజనీరింగ్ కళాశాల లో బుధవారం పేద విద్యార్థులకు ఎంసెట్ కోచింగ్ మెటీరియల్ లు ఉచితంగాపంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి గవర్నమెంట్ పాలిటెక్నికల్ ఈసీ హెచ్ ఓ డి మధుసూదన్ రెడ్డి హాజరై నారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ భాస్కర్ మాట్లాడుతూ. ఆయన ఈ కళాశాలలోప్రస్తుతం ఇంటర్మీడియట్ చదివిన విద్యార్థిని విద్యార్థులకు 200 మందికి ఎంసెట్ కోచింగ్ ఉచితంగా ఇవ్వడంతో పాటు వారికి వసతి భోజన సౌకర్యము కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇంకా ఎంతమంది విద్యార్థులు వచ్చినా వారికి ఉచితంగా కోచింగ్‌తో పాటు వసతి భోజనం కల్పిస్తామన్నారు. కోచింగ్ తీసుకున్న విద్యార్థులకు ఎంసెట్ ర్యాంకు రాకపోతే ఉచితంగా తాను నాలుగేళ్ల పాటు ఫీజు లేకుండా ఉచితంగా విద్యను అందిస్తామన్నారు. ఈ కాలేజీ నందు సీఈసీ. ఈఈఈ .ఏ ఐ. ఈసీఈ. కోర్సులు ఉన్నాయన్నారు.ఎంసెట్లో మంచి ర్యాంకు సాధించిన విద్యార్థులకు గవర్నమెంట్ ఇచ్చిన ఫీజులు ప్రకారం తీసుకుంటామని అదనపు ఫీజులు తీసుకోమని ఆయన అన్నారు. ఈ కళాశాలలోఅధునాతనమైన కంప్యూటర్స్ ఉండడం వలన ప్రభుత్వం కళాశాలకు ఎంసెట్ ఎగ్జామ్స్ సెంటర్‌ను ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ పాలిటెక్నికల్ కళాశాల హెచ్ ఓ డి ఈసీఈ మధుసూదన్ రెడ్డి. బిట్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి. పారా మెడికల్ ప్రిన్సిపాల్ నాగేంద్ర. విద్యార్థులు కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సాంఘిక చైతన్యానికి మూలం నాటకం

**ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి**



కడప కల్చరల్, మేజర్‌న్యూస్ వాస్తవ దృక్పథానికి, సాంఘిక చైతన్యానికి మూలం నాటకమని, సమాజంలో ప్రతి సమస్యకు ప్రతిస్పందించేది, ప్రతి సంఘటనను ప్రతిబింబింపచేసేది నాటకమేనని వైఎస్ఆర్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికా ర్జున రెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ రంగస్థల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం కడప రాజీవ్ కల్చరల్ క్లబ్‌లో రంగస్థల కళాకారుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో నాటకం ఒక భాగమని, ఏ ప్రక్రియకు లేని గొప్పదనం నాటకానికి ఉందని చెప్పారు అందరిని ఆకట్టుకొనే లలిత కళల సమైఖ్య స్వరూపం నాటకమని అన్నారు. ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం రాష్ట్ర సభ్యులు డా. తవ్వా వెంకటయ్య మాట్లాడుతూ నాటకం పురోగమించాలంటే ప్రతి విశ్వవిద్యాలయంలో రంగస్థల కళల విభాగం ఉండాలని, ఒకప్పుడు దేదీప్యమానంగా వెలిగిన నాటకం ఇప్పుడు వెల వెలబోతుందని, దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత తెలుగువారందరి పైన ఉందన్నారు. ప్రముఖ నటుడు, కవి డా. వెల్లాల వెంకటేశ్వరాచారి మాట్లాడుతూ 1962 మార్చి 27న వియన్నాలో తొలి ప్రపంచ రంగస్థల దినోత్సవం జరిగిందని, ప్రపంచంలో ఉన్న కళాకారులందరూ ఐకమత్యంతో ఉండాలనే సదుద్దేశంతో ప్రపంచ రంగస్థల దినోత్సవాన్ని ఏర్పాటు చేశారని, అప్పటి నుండి ప్రపంచమంతా ప్రపంచ రంగస్థల దినోత్సవం జరుపుకుంటున్నారని అన్నారు. ప్రపంచ రంగస్థల దినోత్సవం సందర్భంగా వైయస్ఆర్ జిల్లా రచయితల సంఘం వారు జిల్లాలో ప్రసిద్ధులైన రంగస్థల కళాకారులు జి. రామసుబ్బయ్య, రామనపల్లె శంకర్, ఎన్. సుబ్బరాయుడు, కె. ఓబులేసు, బాల ఓబులయ్య, ఎం. చెన్నయ్యలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల మురళి, టి.గంగయ్య, పి.నారాయ ణ, జె.గంగయ్య తదితరులు పాల్గొన్నారు

## బీజేపీ కే హటావో- దేశ్ కే బచావో-సీపీఐ




ములకలచెరువు, మేజర్‌న్యూస్: రాజ్యాంగ హక్కులను మంట కలుపుతున్న మతోన్మాద బిజెపిని ఓడించి దేశాన్ని రక్షించుకోవాల్సిన తక్షణ అవసరం ప్రతి కమ్యూనిస్టు పార్టీ కార్యకర్త పైనా,దేశ పౌరులందరి పైనా ఉందని సీపీఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్. నరసింహులు పేర్కొన్నారు. బుధవారం స్థానిక మదనపల్లె రోడ్డులోని కార్యాలయంలో ఆ పార్టీ మండల కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన పి.ఎల్.నరసింహులు, జిల్లా కార్యవర్గ సభ్యులు టి. కృష్ణప్ప మాట్లాడుతూ బీజేపీ కేంద్రంలో అధికారం చేపట్టాక ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కి దేశ ప్రజల ప్రాథమిక హక్కులను కాలరాస్తున్నదని,నల్ల చట్టాలపై దేశవ్యాప్తంగా జరిగిన రైతు ఉద్యమంలో కేంద్రం ఇచ్చిన హామీలను ఇంతవరకు అమలు చేయలేదన్నారు.వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఎలాగైనా అధికారం చేజిక్కించుకోవాలని బిజెపి కుట్రలు పన్నుతోందని, రాముడు పేరుతో ప్రజల్లో భావోద్వేగాలు రెచ్చగొట్టి ఓట్లు పొందాలని చూడడం చాలా దారుణాతిదారుణం అన్నారు.సిఎఏ,ఎన్ఆర్ సీ లను అమలు చేస్తామని ఎన్నికల ముందు నిర్ణయించడం హిందువుల ఓట్లతో మళ్లీ అధికారం కైవసం చేసుకునే కుట్రలో భాగమేనని,దేశంలోని ప్రజానీకం పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలు,పన్నులభారాలు,పెట్రోల్,డీజిల్,వంటగ్యాస్ ధరల పెంపు,నిరుద్యోగం తదితర ఇబ్బందులతో సతమతమవుతున్నా కూడా బిజెపి సర్కార్ ఏమాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. బీజేపీ హటావో, దేశ్ కో బచావో అనే నినాదంతో వచ్చే ఎన్నికల్లో ఇండియా కూటమి పక్షాన నిలబడి, బిజెపికి-ఆ పార్టీకి మద్దతిస్తున్న ప్రాంతీయ పార్టీలను ఓడించేందుకు కార్మికులు, కర్షకులు,యువకులు,విద్యార్థులు,మేధావులు,మహిళలు అందరూ కూడా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో నియోజకవర్గపు కార్యదర్శి ఎస్.మనోహర్ రెడ్డి, మండల కార్యదర్శి కె. అంజనప్ప,మండల కార్యవర్గ సభ్యులునరసింహులు,భాస్కర్,కుమార్,జయాకర,శివమ్మ, రెడ్డెప్ప,శివప్ప, ఉత్తన్న, చౌడప్ప, తదితరులు పాల్గొన్నారు.

# ఇడుపులపాయ నుంచి ప్రారంభమైన బస్సు యాత్ర

## - తండ్రి సమాధికి నివాళులు - ఆశీస్సులు తీసుకున్న సిఎం జగన్
## - ఎక్కడ చూసినా జన నీరాజనం - రాష్ట్రం వ్యాప్తంగా 21 రోజులు సాగనున్న బస్సు యాత్ర





వేంపల్లె మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సారధ్యంలో సాగనున్న మేమంతా సిద్ధం బస్సు ఇడుపులపాయ నుంచి ప్రారంభమైంది. బుధవారం ఆయన తాడేపల్లి నుంచి బయలుదేరి ఇడుపులపాయకు మధ్యాహ్నం 12.45 గంటలకు చేరుకున్నారు. ఇడుపులపాయ ఎస్టేట్ లోని వైఎస్ఆర్ ఘాట్ వద్దకు చేరుకుని దివంగత డాక్టర్ వైఎస్ఆర్ కు ఘనంగా నివాళులర్పించారు. అలాగే తండ్రి ఆశీస్సులు తీసుకుని బస్సు యాత్రను ప్రారంభించారు. అడుగడుగునా ప్రజలు ఆయనకు స్వాగతం పలికారు. వైఎస్సార్‌సీపీ నాయకులు గజమాలలతో ఆహ్వానం పలికి.. మేమంతా సిద్ధం అంటూ నినాదాలు చేశారు. ఎక్కడ చూసినా సిఎం జగన్ కు జన నీరాజనం పట్టారు. ఈనెల 27 న ప్రారంభమైన బస్సు యాత్ర 21 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగనుంది. వీరన్నగట్టుపల్లి క్రాస్ వద్ద బస్సు యాత్రలో పాల్గొనే ప్రజల కోసం వైఎస్సార్‌సీపీ నాయకులు మజ్జిగ, నీళ్లు ఏర్పాటు చేశారు. కుమ్మరాంపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ గంగిరెడ్డి రామాంజనేయ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలు పూలు, హారతి ద్వారా స్వాగతం పలికారు. అలాగే పెద్ద బాణాసంచా కాల్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు. స్థానిక సాయి రజిత పెట్రోలు బంకు వద్ద మాజీ ఎమ్మెల్సీ ఎస్వీ సతీష్ కుమార్ రెడ్డి, జడ్పీటీసీ ఎమ్. రవికుమార్ రెడ్డి, మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, జేసిఎస్ కన్వీనర్ ఆర్. శ్రీనివాసులు సిఎం జగన్ కు స్వాగతం పలికారు. అనంతరం గండిరోడ్డు, వైఎస్ఆర్ సర్కిల్, కడప రోడ్డు మీదుగా ప్రజలకు అభివాదం తెలుపుతూ సిఎం జగన్ యాత్ర కొనసాగించారు. కడప రోడ్డు నందు ఎంపిపి ఎన్.లక్ష్మిగాయిత్రీ, వైఎస్సార్‌సీపీ నాయకులు గుమ్మడికాయ దిష్టి తీసి బస్సు యాత్ర విజయవంతం కావాలని కోరారు. హనుమాన్ జంక్షన్ వద్ద చేరుకున్నంతరం వేముల మండలం వేల్పుల రాము ఆధ్వర్యంలో భారీ గజమాలతో కార్యకర్తలు సిద్ధం సిద్ధం అంటూ పెద్దఎత్తున నీరాజనాలు తెలిపారు. కడప-పులివెందుల రోడ్డు మార్గాన బయలుదేరి.. తంగేడుపల్లి క్రాస్ వద్ద నుంచి ప్రొద్దుటూరు రోడ్డు మార్గన బస్సు యాత్ర కొనసాగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున నాయకులు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఫిర్యాదులను సత్వరం పరిష్కరిస్తున్నాం

## జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిశోర్



రాయచోటి కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరించి జిల్లాలో సి విజిల్, ఎన్‌కోర్, ఈఎస్ఎంఎస్‌ల ద్వారా అందిన ఫిర్యాదులను సత్వరం పరిష్కరిస్తున్నామని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిశోర్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనాకు వివరించారు. బుధవారం విజయవాడలోని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం నుండి పెండింగ్ ఫామ్స్ 6, 7, 8, 8ఏ, ఎన్ కోర్, సి-విజిల్, ఈఎస్ఎంఎస్, కౌంటింగ్ కేంద్రాల ఎంపిక, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వల్నబిలిటి మ్యాపింగ్, హెూం ఓటింగ్, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు తదితర అంశాలలో కలెక్టరు మరియు జిల్లా ఎన్నికల అధికారులతో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి పలు అంశాలలో దిశా నిర్దేశం చేశారు. రాయచోటి కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిశోర్, జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఓ సత్యనారాయణరావు వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమాలని కట్టుదిట్టంగా అమలు చేయాలన్నారు. పెండింగ్ ఫామ్స్ 6, 7, 8, 8ఏ లపై వెంటనే చర్యలు తీసుకొని పరిష్కరించాలని సంబంధిత ఈఆర్ఓ అధికారులకు సూచించారు. సి విజిల్ ద్వారా అందిన ఫిర్యాదులను 100 నిమిషాల్లో తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. ఎస్.ఎస్.టి, వి.ఎస్.టి, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటిస్తూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని పటిష్టంగా అమలుపరిచేలా కృషి చేయాలన్నారు. ఎలక్ట్రానిక్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టంను విస్తృత స్థాయిలో వినియోగించాలని చెప్పారు. అనంతరం వివిధ అంశాలలో తగు సూచనలు జారీ చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో కలెక్టరేట్ ఎస్డిసి వెంకటసుబ్బయ్య, వివిధ నోడల్ అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మేమంతా సిద్ధం సభకు భారీగా తరలిన కార్యకర్తలు



పులివెందుల టౌన్. మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇడుపులపాయ నుండి ఇచ్ఛాపురం వరకు మేమంతా సిద్ధం అంటూ ఎన్నికల సమరానికి శంఖారావం పూరించారు. బుధవారం ఇడుపులపాయలోని తండ్రి సమాధి వద్ద ఆయన ఆశీస్సులు తీసుకొని మేమంతా సిద్ధం బస్సు యాత్రను ప్రారంభించి అనంతరం ప్రొద్దుటూరులో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా పులివెందుల పట్టణ వైఎస్ఆర్సీపీ నాయకులు కడియాల బ్రదర్స్ కడియాల లక్ష్మీనారాయణ, కడియాల జనార్ధన ఆధ్వర్యంలో ఐదవ వార్డు లోని వైఎస్ఆర్సీపీ కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పొద్దుటూరులో నిర్వహించే ముఖ్యమంత్రి మేమంతా సిద్ధం సభకు బయలుదేరారు. యాత్రకు బయలుదేరే బస్సులను మున్సిపల్ ఇంచార్జ్ మనోహర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ గోటూరు చిన్నప్ప, జండా ఊపి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తలపెట్టిన బస్సు యాత్రను విజయవంతం చేసేందుకు పులివెందుల నుండి లక్షలాది మంది కార్యకర్తలు, అభిమానులు స్వచ్ఛందంగా తరలిరావడం చూస్తుంటే రాబోయే ఎన్నికల్లో ఫ్యాను గాలికి ప్రతిపక్ష పార్టీలు దూదిపింజలా కొట్టుకుపోవడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి, జేసిఎస్ కన్వీనర్ చంద్రమౌళి, కౌన్సిలర్ ఖాదర్ బాషా, వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# కోడూరు నిఅభివృద్ధి పథంలో తీసుకెళ్లడం లక్ష్యం

## జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి యనమాల భాస్కర్ రావు వెల్లడి



చిట్వేలి మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం రైల్వే కోడూరు నియోజకవర్గం జనసేన పార్టీ విజయం సాధించడం జరుగుతుందని జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి యనమాల భాస్కరరావు వెల్లడించారు రాజకీయాలలో మార్పులు రావాలి అంటే యువకులు రాజకీయాల్లోకి రావాలి ప్రజా సమస్యల పట్ల తక్షణమే స్పందించే వ్యక్తిత్వం తనకు ఉందని జనసేన సైన్యం తనకు సహకరిస్తుందని పవన్ కళ్యాణ్ లాంటి రాజకీయ నాయకుడిని తన జీవితంలో చూడలేదని రాజకీయాలలో ఉన్నతమైన ఆదర్శాలు పరోపకారమే పెట్టుబడిగా పెట్టి తనకు జీవితాన్నిచ్చిన సినిమా కళామతల నుంచి వచ్చిన డబ్బును ప్రజల కోసం ఉపయోగిస్తున్న ఏకైక నాయకుడు పవన్‌కళ్యాణ్‌ని పోత్తు ధర్మం ప్రకారం తనకు తెలుగుదేశం పార్టీ కేడర్ సహకరిస్తుందని తెలుగుదేశం పార్టీలో అపర రాజకీయ అనుభవము ప్రతి గ్రామములోనూ కార్యకర్తలతో సంబంధాలు ఉన్నటువంటి విశ్వనాథ నాయుడు అలాగే రాజకీయాల్లో సంచలనంగా మారిన ముక్కారూపానంద రెడ్డి తన విజయం కోసం కృషి చేస్తారన్నారు. తెలుగుదేశం బిజెపి జనసేన ఉమ్మడి అభ్యర్థిగాటమికి బహుమతిగా ఇస్తారన యానమాల భాస్కర్ తెలియజేశారు రైల్వే కోడూరులో ఎలక్షన్ ఉన్నప్పుడు అభివృద్ధికి శంకుస్థాపన చేసిన కొరముట్ల శ్రీనివాసులు గత నాలుగు సంవత్సరాల నుండి ఎందుకు చేయలేదని అనునిత్యం ప్రజాసేవ పట్ల అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు లేదని ప్రజలకు అందుబాటులో కూడా ఎమ్మెల్యే లేకపోవడం తీవ్ర బాధ కలిగిస్తుందని తను అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పట్ల నిరంతరం కృషి చేస్తానని పెద్దలు విశ్వనాథ నాయుడు రూపానంద రెడ్డి ఆలోచనలకు ఆశయాలకు అనుగుణంగా వారు చెప్పిన ఆదర్శాలతో కోడూరులో రాజకీయం ఉంటాయని ఆయన తెలిపారు ఒక ఉన్నత స్థాయి కంపెనీకి బాధ్యతగా పనిచేస్తూ ఉన్నప్పుడు ప్రభుత్వంలో ఉన్న పెద్దలను కలవాల్సి వస్తుందని వాటిని పట్టుకుని కోవర్టుగా అభివర్ణించడం సిగ్గుచేటన్నారు. తనకు నియోజకవర్గంలో చాలా గ్రామాలలో బంధుత్వాలు పరిచయాలు ఉన్నాయని దానికి తోడు జనసేన వీరాభిమానులు కోడూరు నియోజకవర్గం పెట్టిన పేరని తెలుగుదేశం కేడర్ పూర్తిగా విజయం కోసం పరితపిస్తారని విజయ దుందుభి మోగించే స్థానాలలో నియోజకవర్గాల్లో కోడూరు మొదటి స్థానంలో ఉందని అందరూ కలిసి జనసేన విజయం సాధించడం ఖాయమని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో చెట్టు వేల మండల జనసేన నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

VIKAS COLLEGE OF EDUCATION (B.Ed.,)
Pabbapuram Village, C.K.Dinne Mandal. Kadapa. Contact No.: 8247202112

B.Ed. Admission Notification Spot Admissions & Management Quota EDCET Code:VCEP

Applications are invited for Spot Admission and Management Quota Admissions in B.Ed Course. Candidates having Degree with 50% for OC and 45% for BC, SC and ST/PH with qualified EDCET or without qualified EDCET. Eligible Candidatesmay attend on or before 04.04.2024 for Spot Admissions and Management Quota admissions with all original Certificates.

PRINCIPAL

సూర్య
www.SURYAA.com

గత 17 సంవత్సరాల నుంచి దిగ్విజంగా నడుపబడుతున్న

సూర్య దినపత్రికకు విలేకరులు కావలెను

కడప జిల్లా - కడప, కోటిరెడ్డి సర్కిల్, కలెక్టరేట్, ఎర్రముక్కపల్లి, రిమ్స్, అగ్రికల్చర్, కడప క్రైం, దువ్వూరు, ప్రొద్దుటూరు అర్బన్, ప్రొద్దుటూరు క్రైం, చాపాడు, మైలవరం, పెద్దముడియం, జమ్మలమడుగు టౌన్, సింహాద్రిపురం, తొండూరు, లింగాల, వేముల, చక్రాయపేట, వీరపునాయునిపల్లె.

అన్నమయ్య జిల్లా, పీలేరు నియోజకవర్గం : పిటిఎం, కలికిరి, వాయల్పాడు, కలకడ, గుర్రంకొండ

సంప్రదించాల్సిన నెంబర్లు : 9177345622, 8897594213, 9491490468

## భవిష్యత్తు కార్యాచరణ పై విస్తృతస్థాయి సమావేశం

### రాష్ట్ర కార్యదర్శి రవి శంకర్ రెడ్డి



కడప ఏడురోడ్లు మేజర్‌న్యూస్: తమ రాయల సీమ కమ్యూనిస్టు పార్టీ బుధ వారం నగరంలోని ఆయన నివాసంలో సత్యసాయి జిల్లా కార్యదర్శి కామ్రేడ్ నాగన్న అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో భవిష్యత్తు కార్యాచ రణ పై పలు అంశాలను చర్చించిం దని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎన్ రవిశంకర్ రెడ్డి అన్నారు కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు ఎటు వంటి అభివృద్ధి పనులు చేయ కుండా, ఎవరికివారు తమ కు కేంద్రంలోని బిజెపికి 400 స్థానాలు వస్తాయని, రాష్ట్రంలో 175 స్థానాలలో తామే గెలుస్తామని ప్రతి పక్షమే ఉండదని మరొకరు ధీమా వ్యక్తం చేస్తున్నారని ఎద్దేవా చేశారు ప్రజలు ఎవరిని ఎన్నుకోవాలో ఆలోచిం చనీయ కుండా, ప్రజలను వారి మాటల గారడితో మాయ చేసి మభ్యపె డుతున్నారని దుయ్యబట్టారు వీళ్ళందరి భవితవ్యం త్వరలోనే తేలనుందని పేర్కొన్నారు కేంద్రం, రాష్ట్రం రాయల సీమ ప్రాంతాన్ని ఉద్దేశపూర్వకంగానే ఎడారిగా స్మశానం గా మార్చా రని ధ్వజమెత్తారు నిత్యం కరువులు, వలసలు ఆత్మహత్యలు నిరుద్యోగుల సమ స్యలను, నీటి ప్రాజెక్టులు, ఉక్కుపరిశ్రమ, రైల్వే మార్గాలను, విస్మరించడంలో ఎవరికి వారే సాటిని ఆయన విమర్శిం చారు ఇందులో రాయల సీమ ప్రాంతానికి చెందిన ముఖ్య కార్యకర్త లు హాజరయ్యారు ఈ కార్యక్రమం లో పార్టీ సీనియర్ నాయకులు లింగమూర్తి రాయల సీమ జిల్లాల ప్రతినిధులు మక్బూల్ బాషా మడగలం ప్రసాద్, తస్లిమ్, లక్ష్మీదేవి, సుబ్బరాయుడు వెంకటేశు తదితరులు పాల్గొన్నారు

## వై వి యు కాన్వకేషన్ కు దరఖాస్తుల వెల్లువ



కడప వైవియూ మేజర్‌న్యూస్ : యోగి వేమన విశ్వవిద్యాలయం కాన్వకేషన్ దరఖాస్తు గడువు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు అప్రమత్త మవుతున్నారు. యూనివర్శిటీ స్నాతకోత్సవంలో డిగ్రీ పీజీ, పీహెచ్.డి. పట్టాలు పొందడానికి దరఖాస్తు గడువు ఈ నెల 30 కి ముగియనుండడంతో దరఖాస్తు చేసేందుకు వచ్చిన విద్యార్థులతో విశ్వవిద్యాలయ ప్రాంగణం సందడి నెలకొంది. విశ్వవిద్యాలయ అధికారులు విద్యార్థుల సౌకర్యార్థం పలు విభాగాలను ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వై వి యు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎన్ ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటిదాకా వివిధ డిగ్రీల పట్టాల కోసం 10,682 మంది విద్యార్థులు దరఖాస్తులు చేసుకున్నారన్నారు. ఈ మూడు రోజుల్లో దరఖాస్తుల సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశం ఉందన్నారు. విద్యార్థులు సకాలంలో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు

# బద్వేల్ పట్టణంలో వికలాంగుల ఇళ్ల స్థలాల పోరాటానికి సిపిఐ జిల్లా సమితి సంపూర్ణ మద్దతు

బద్వేలు మేజర్‌న్యూస్: వికలాంగుల భూ పోరాటానికి తన స్వార్థంకోసం అడ్డంకిగా మారిన నోబుల్ శంకర్ రెడ్డి ఆస్తులపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర డిమాండ్ అధికార పార్టీకి తలొగ్గి వికలాంగులుఅనిచూడకుండా గుడిసెలు కాల్చి వేయించిన బద్వేల్ ఆర్డీవో పై హెచ్ఆర్సీ లోకాయుక్త, ఎస్సీ ఎస్టీ కమిషన్కు ఫిర్యాదు చేస్తాం బద్వేలు పట్టణంలో 941 సర్వే నెంబర్లు ఇల్లు లేని నిరుపేదలైన వికలాంగులు అయిన విభిన్న ప్రతిభావంతులు బద్వేలు రెవెన్యూ ఆఫీసులు చుట్టూ సచివాలయాలు చుట్టూ మరియు ఆర్డిఓ ఆఫీసుల చుట్టూ తిరిగి తిరిగి అప్లికేషన్ పెట్టి వేసారి పోయి బద్వేలు పట్టణంలో టిడ్కో ఇళ్లకు కేటాయించిన స్థలంలో ఈనెల 15వ తారీఖున స్వతంత్రంగా గుడిసెలు వేసుకోవడం జరిగినది అయితే ఆ గుడిసెలకు ఎదురుగా ఉన్నటువంటి విద్యాసంస్థ అధినేత నోబుల్ శంకర్ రెడ్డి అనే వ్యక్తి అధికార పార్టీ ప్రతినిధిగా ఉంటూ అధికార పార్టీ అండదండలతో అధికారులకు డబ్బులు ఎరగా వేసి మునిసిపల్ అధికారులు రెవిన్యూ అధికారులు మరియు పోలీస్ అధికారులు వందల సంఖ్యలో అక్కడికి వచ్చి గత వారం రోజులుగా వికలాంగులు నిర్మించుకున్న గుడిసెలపై అర్ధరాత్రి సమయంలో వికలాంగులని కనికరం లేకుండా విలువైన వస్తువులు ఉన్నప్పటికీ వంట సామాగ్రి మంచాలు సైతం ధ్వంసం చేయడం సిగ్గుచేటని వారు ప్రశ్నించారు మరియు అంతేకాకుండా నోబుల్ శంకర్ రెడ్డి అనే వ్యక్తి నా ఇంటి ముందు లేబర్స్ మరియు ఎస్సీ ఎస్టీలు ఉండకూడదు అందుకు ఎంత ఖర్చైనా సరే నేనే భరా ఇస్తానంటూ వికలాంగులపై కక్ష సాధింపు చర్యతో అధికారులతో చేతులు కలిపి వికలాంగుల గుడిసెలు తొలగించడం హేయమైన చర్య అని వారు తీవ్రంగా ఖండించారు అంతేకాకుండా శంకర్ రెడ్డి అనే వ్యక్తి బద్వేలు పట్టణంలోని మడకవారిపల్లె గ్రామ పొలం సర్వేనెంబర్ 952 లో 49,50 ప్లాట్లలో నకిలీ పట్టాలు సృష్టించుకుని ప్యాలెస్ లాగా ఇల్లు కట్టుకుని మరియు ఆ ఇంటి వెనకనే అదే సర్వే నంబర్లలో 64 65 ప్లాట్లలో ఆయన గెస్ట్ హౌస్ కట్టుకుని నిర్మించుకొని ఉన్నాడు ఈ ప్లాట్ లన్ని నకిలీ పట్టాల ద్వారానే పొందాడు మరియు 257,258,279, 280,8సెంట్ల ప్లాట్లను నకిలీ పట్టాల ద్వారానే ఆక్రమించుకున్నాడు ఇదేమని ఎవరైనా అడిగితే డబ్బుతో మ్యానేజ్




చేయడం అధికార పార్టీతో బెదిరించడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్యగా మారినది శంకర్ రెడ్డి కుటుంబంలో ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారా లేక వాళ్ల బంధువుల్లో ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారా అని వారు ప్రశ్నించారు అంతేకాకుండా గతంలో ఆయన నిర్మించుకున్న స్కూల్ స్థలంలో రెండు ఎకరాల 30 సెంట్లు ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుని కంచవేసుకుని స్కూల్ నిర్మాణాన్ని చేపట్టి పేద ప్రజల నుండి కోట్లాది రూపాయలు సొమ్మును వసూలు చేస్తున్నాడు గతంలో రేకుల షెడ్ లో నిర్మించుకున్నటువంటి స్కూలు ఈరోజు యూనివర్సిటీ లాగా మార్చాడంటే ఎన్జీవో ప్లాట్ లలో చేసిన నకిలీ పట్టాల ద్వారా అవినీతి దీనికి నిదర్శనమని వారన్నారు ఎన్జీవో ప్లాట్ లలో బతకలేని నిరుపేదలు టీ స్టాల్ పెట్టుకొని బతుకుతుంటే ఓర్వలేని శంకర్ రెడ్డి అధికారుల చేత బెదిరించి ఆ అంగడిని తీసివేసి వారిని రోడ్డుపాలు చేసిన ఘనత శంకర్ రెడ్డికే దక్కుతుంది , తన స్కూల్ ట్రస్ట్ పేరుతో ప్రభుత్వ భూమిని పొంది ప్రభుత్వానికి డబ్బులు కట్టకుండా మోసం చేసేది ఈ శంకర్ రెడ్డి కాదా! మానవతా సేవా ముసుగులో మనుషులను అసహ్యించుకునే నీకు ఈ వికలాంగుల గోడు తప్పక తగులుతుందని తక్షణమే నోబుల్ శంకర్ రెడ్డి బినామీ ఆస్తుల పైన సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని లేకుంటే సిపిఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్త ఉద్యమం చేపడుతామని ఆయన హెచ్చరించారు. ఈసమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్. నాగసుబ్బారెడ్డి, సుబ్రహ్మణ్యం వీరశేఖర్, బాదుల్లా పాల్గొన్నారు

## జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్ డైలీ రిపోర్ట్

కడప కలెక్టరేట్ మేజర్‌న్యూస్: జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లం ఘనపై మొత్తం 246 ఫిర్యాదులు అందగా.. 242 ఫిర్యాదులకు పరిష్కారం అందించా మని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామ రాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై వేర్వేరు ఫిర్యాదు వేదికల ద్వారా అందిన ఫిర్యాదు లపై జిల్లా ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో చర్యలు తీసుకోవడం జరుగు తోందని జిల్లా కలెక్టర్ వి విజయరామరాజు అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్ ఫిర్యాదుల పరిష్కార నివేదికను విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా మొత్తం 246 ఫిర్యాదులు అందగా.. 242 ఫిర్యాదులకు పరిష్కారం చేయడం జరిగిందని చెప్పారు 4 ప్రోగ్రెస్ లో ఉన్నాయని చెప్పారు ఇందులో భాగంగా ప్రింట్ మీడియా ద్వారా 53 ఫిర్యాదులు అందగా.. 50 ఫిర్యాదులను పరిష్కరించడం జరిగింది. 3 ప్రోగ్రెస్ లోపాలు న్నాయని చెప్పారు. కంప్లైంట్ మానిటరింగ్ యాప్/ సీఈవో ద్వారా 28 ఫిర్యాదులు అందగా.. 27 ఫిర్యాదులను పరిష్క రించగా 1 ప్రోగ్రెస్ లో ఉందని చెప్పారు డిస్ట్రిక్ట్ కాల్ సెంటర్ ద్వారా 3 ఫిర్యాదులు అందగా.. మూడింటిని పరిష్కరించడం జరిగిందని అన్నారు ఎన్. జి.పి.ఎస్.(1950) ద్వారా 3 ఫిర్యాదులు అందగా.. మూడింటిని పరిష్క రించడం జరిగిందన్నారు ఎన్.జి.ఎస్.పి (సిటిజన్) యాప్ ద్వారా 135 ఫిర్యా దులు అందగా 135 పరిష్కరించడం జరిగింది. సోసియల్ మీడియా ద్వారా 15 ఫిర్యాదులు అందగా... 15 పరిష్కరమయ్యాయని పేర్కొన్నారు ఎలెక్ట్రానిక్ మీడియా ద్వారా 5 ఫిర్యాదులు అందగా.. 5 ఫిర్యాదులను పరిష్కరించడం జరిగిందని చెప్పారు ఆఫ్ లైన్ ద్వారా 4 ఫిర్యాదులు అందగా.. 4 పరిష్కర మయ్యాయని తెలిపారు ఎఫ్.ఎస్.టి., ఎస్.ఎస్.టి., పోలీసు ఎన్ఫోర్స్మెంట్ టీమ్స్ ద్వారా చేపట్టిన సీజర్ మేనేజ్మెంట్ ప్రక్రియ ద్వారా కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుండిఇప్పటి గత మంగళవారం 26-వరకు జిల్లా వ్యాప్తంగా రూ.26,00,376 ల మేర నగదు, రూ.68,14,100 ల విలువైన లిక్కర్, ఇతర వస్తువులను సీజ్ చేయడం జరిగిందని చెప్పారు అలాగే 129 ఎఫ్.ఐ.ఆర్ కేసులు నమోదు చేయడం జరిగిందని అన్నారు

## జాతీయ సదస్సులో అన్నమాచార్య విద్యార్థుల ప్రతిభ



రాజంపేట మేజర్‌న్యూస్:అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు జాతీయసదస్సులో ప్రతిభ కనబరిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.ఎం.వి నారాయణ బుధవారం వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ-బ్లేజ్ 2కె-24 అను పేరిట ఎస్.వి యూనివర్సిటీ, ఈఈఈ విభాగం, తిరుపతిలో నిర్వహించిన జాతీయస్థాయి సదస్సులో ఆటోమేటిక్ ఇరిగేషన్ సిస్టమ్ విత్ వైర్లెస్ కంట్రోల్ అండ్ ఎన్విరాన్మెంటల్ మానిటరింగ్ బై యూజింగ్ సోలార్ పవర్ అను అంశంపై నమూనాను ప్రాజెక్టు ఎక్స్ పో లో ప్రదర్శించినందుకు బి.తేజరాజు, ఉమా మహేశ్వరి, తేజా శ్రావణి, ఉదయ్ లు మొదటి బహుమతి అందుకున్నారని తెలిపారు. అనంతరం ప్రతిభచాటిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం డాక్టర్ చొప్పా గంగిరెడ్డి, వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ చొప్పా అభిషేక్ రెడ్డి, ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ ఎం.పద్మలలితలు అభినందించారు.

## రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుకే సాధ్యం

### ఆలయ కమిటీ అధ్యక్షురాలు చంద్రమ్మ



పీలేరు మేజర్‌న్యూస్: రాష్ట్రము అన్ని రంగాలలో అభివృద్ధి మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబుకే సాధ్యమని. గత 14 సంవత్సరాల పాలనలో దేశ స్థాయిలో మన రాష్ట్రానికి గుర్తింపు తెచ్చారని. పీలేరు సీతారామ లక్ష్మణ ఆంజ నేయ స్వామి ఆలయ కమిటీ అధ్యక్షురాలు ప్రముఖ సంఘ సేవకురాలు బి చంద్రమ్మ బుధవారం ఉపాధి హామీ పథకంలో గ్రామాలలో పేదవారి ఇండ్లలో గాదెల నిండా బియ్యం ఉండేవి అని. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా బియ్యం సరఫరా చేయడం లేదని కేంద్ర ప్రభుత్వం మాత్రం చేస్తున్నా రని బియ్యం సరఫరా చేస్తున్నారని ఆమె తెలిపారు. ప్రతి సంవత్సరం సంక్రాంతి కానుకను ఉచితంగా పంపిణీ చేశారని విజన్ 20 20 ద్వారా వేలాది మంది యువకులకు ఉపాధి లభించిందని అనంతపూర్ జిల్లాలో కియా కార్ల కంపెనీ స్థాపన ఆయన పాలనలో వచ్చిందని పాడి రైతు లకు బ్యాంకుల ద్వారా సబ్సిడీ రుణాలు ఇచ్చారని ప్రతి గ్రామంలో దేవాల యాలను నిర్మిం చారు ఆని పాఠశాల లలో చదువుకునే బాలికలకు సైకిల్ పంపిణీ చేశారని చంద్రబాబు అధికారంలోనికి వచ్చిన వెంటనే 4000 రూపాయలు పెన్షన్ ఇస్తారని మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణం , ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా సరఫరా చేస్తారని, ప్రతి రైతుకు ఏడాదికి 20000 ఆర్థిక సహాయం, తల్లికి వందనం పథకం కింద ప్రతి ఏటా 15000 రూపాయలు ఇంట్లో చదువుకునేఎంతమంది పిల్లలు ఉంటే ఇంట్లో అంతమందికి 15000 రూపాయలు ఇస్తారని, 20 లక్షల మందికి ఉపాధి కల్పిస్తారని చంద్రమ్మ తెలిపారు

## పేరాల గుట్ట వేలం 1.65 లక్షలు ఖరారు

గాలివీడు, మేజర్‌న్యూస్: మండలంలోని గోరాన్ చెరువు గ్రామ పంచా యితీ పేరాల గుట్ట సహజ వనరులు అయిన కట్టుడు రాయి గేటు వేలం పాట బుధవారం పూర్తయింది. రాయచోటి డివిజన్ డీఎల్పీఓ అదేశాను సారం ఈవోపిఅర్డి శేఖర్ నాయక్ , సర్పంచ్ దీప్తి ఆధ్వర్యంలో పంచాయితీ కార్యదర్శి సరోజమ్మ లు వేలంపాట నిర్వహించగా పేరాల గుట్ట అత్యధికంగా రూ. 1,65 లక్షలు గ్రామంలోని గేటు కు చెందిన గుత్తేదారు దక్కించు కున్నాడు. గతేడాది కంటే ఈ సంవత్సరం అదనంగా రూ.50 వేలు పోవడం గ్రామ ప్రజలను ఆశ్చర్యపరిచింది. 1ఏప్రిల్ 2024 నుంచి 30 మార్చి 2025 వరకు కొనసాగనుందని పంచాయతీ సెక్రటరీ సరోజమ్మ తెలిపారు. ఈ కార్య క్రమంలో గ్రామ పంచాయతీ కార్యవర్గ సభ్యులు, సచివాలయ సిబ్బంది, వేలం పాట పోటీ దారులు ,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.SURYAA.com
28 గురువారం, మార్చి 2024

## ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి - ఎస్ ఎఫ్ ఐ, పి డి ఎస్ యు




రాజంపేట మేజర్‌న్యూస్: ఒంటిపూట బడుల నిబంధనలు తుంగలో తొక్కుతూ ప్రభుత్వ ఆదేశాలకు విరుద్ధంగా పాఠశాలలు నడుపుతున్న శ్రీ సాయి విద్యాలయ, భారతీయ విద్యానికేతన్, అక్షర పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సర్వేపల్లి నరసింహ, పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు నేతి నాగేశ్వర డిమాండ్ చేశారు. ఒంటిపూట బడుల సమయంలో నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలు నడుపుతున్నారంటూ ఎస్ ఎఫ్ ఐ, పి డి ఎస్ యు నాయకులు బుధవారం మండల విద్యాశాఖ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఎఫ్ ఐ, పి డి ఎస్ యు నాయకులు మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావంతో సాధారణం కంటే తీవ్రస్థాయిలో మండుటెండలు విరుచుకుపడుతున్న సమయంలో విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 19వ తేదీ నుంచి ఒంటిపూట బడులు నిర్వహిస్తుంటే కొన్ని ప్రైవేటు పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలు నడుపుతున్నారని ఆరోపించారు. విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నా విద్యాశాఖ అధికారులు పాఠశాలలపై శాఖ పరమైన చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహించడంలో అనంత జయం ఏమిటో అర్థం కావడం లేదని అన్నారు. తక్షణమే మండల, జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణగా కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల ఆగడాలపై పెద్ద ఎత్తున నినదిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు శివమణి, మనోహర్, గౌరీ శంకర్, చెంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## లీలావతి వృద్ధాశ్రమంలో అన్నదానం

పులివెందుల టౌన్.మేజర్‌న్యూస్:కోడిదల హుస్సేన్ మ్మ మొదటి వర్ధంతి సందర్భంగా ఇప్పట్ల గ్రామం వద్ద ఉన్న లీలావతి వృద్ధాశ్రమంలో వృద్ధులకు బుధవారం ఆమె కొడుకు రిటైర్డ్ తాసిల్దారు కులాయప్ప, కుటుంబ సభ్యులు వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా మాతృమూర్తి హుస్సేన్ అమ్మ జ్ఞాపకార్థంగా ఈ సంవత్సరం నుంచి ప్రతి ఏటా ఏదో ఒక స్వచ్ఛంద కార్యక్రమాన్ని, తన కార్యక్రమాలు ఏర్పాటు చేయబోతున్నట్లు కూడా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కోడలు మా బున్ని. మనవడు రాజా . మనమరాలు జాస్మిన్. ముని మనుమడు విహాన్. మరియు వారి కుటుంబ సభ్యులు వెంకటరామిరెడ్డి. బాబు. ఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కి మద్దతుగా మహిళలు



యర్రగుంట్ల మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఇడుపులపాయ నుండి మొదలైన బస్సు యాత్రలో భాగంగా యర్రగుంట్ల నగరంలోనికి చేరుకోవడంతో జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ ములే సుదీర్ రెడ్డి కి మద్దతుగా నాలుగు రోడ్లు కూడలి నందు దండే రవి ప్రకాష్ శరత్ ఆధ్వర్యంలో ప్రకాష్ నగర్ కు చెందిన దాదాపు 80 మందికి పైగా మహిళలు పాల్గొన్నారు. ఈలలు, కేకలతో, జై సుధీర్ రెడ్డి అంటూ నినాదాలు చేశారు. వారికి మద్దతుగా కోఆప్షన్ సభ్యులు సూర్యనారాయణ రెడ్డి నిలబడడం జరిగింది.

## పదవ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద డీఈవో ఆకస్మిక తనిఖీ



నిమ్మనపల్లె మేజర్‌న్యూస్:నిమ్మనపల్లె మండలంలో పదవ తరగతి పరీక్షా కేంద్రాలైన జడ్పీ హైస్కూల్ తెలుగు, జడ్పీ ఉర్దూ పాఠశాలను మదనపల్లె డిప్యూటీ డీఈవో శివరాం పురుషోత్తం తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. పరీక్షలు సజావుగా ముగిశాయని చెప్పారు. గతేడాది కన్నా ఈ ఏడాది విద్యార్థులు మంచి మార్కులు సాధిస్తారని తెలిపారు.

## భవిత స్కూలు కేర్ టేకర్ (ఆయా) కు సంఘమిత్ర సిరాజుద్దీన్ ఆర్థిక సాయం



పులివెందుల టౌన్. మేజర్‌న్యూస్: పులివెందుల భవిత స్కూలులో ఆయాగా పని చేస్తున్న అరుణ కుమారుడు మానసిక వికలాంగుడైన కళ్యాణ్ వైద్య ఖర్చులకై కడపకు చెందిన సంఘమిత్ర సేవా సంస్థ అధినేత సిరాజుద్దీన్ మూడు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. పులివెందుల పట్టణం చిన్నన్న రూములో రోడ్డులో ఉన్న భవిత స్కూల్లో ఆయాగా పని చేస్తున్న చిన్నరంగాపురానికి చెందిన అరుణ బుద్ధిమాంధ్యుడైన తన కుమారుడు కళ్యాణ్ వైద్య ఖర్చులకై వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా దివ్యాంగుని కుటుంబానికి చేయూతనందించిన సిరాజుద్దీన్ గారికి ధన్యవాదాలు తెలుపుతున్నట్టు భవిత స్కూల్ రిసోర్స్ ఉపాధ్యా యులు ప్రకాశమ్మ, స్వాతి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ అధ్యక్షులు రఘునాథరెడ్డి, సంయుక్త కార్యదర్శి శీలం సునీల్ కుమార్ , భవితకేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ తోఫా అందజేయడం పూర్వజన్మ సుకృతం ఎర్రపురెడ్డి శరత్ గిరి రెడ్డి




సుండుపల్లి మేజర్‌న్యూస్: సుండుపల్లె గ్రామ ప్రజలకు రంజాన్ తోఫా అందజేయడం తనకు ఆ భగవంతుడు ప్రసాదించిన వరం అని, తన తల్లి మాజీ సుండుపల్లె సర్పంచ్ ఎర్రపురెడ్డి నిర్మలమ్మ జ్ఞాపకార్థం రంజాన్ తోఫాను అందజేస్తున్నా మని మండల వైయస్సార్ కాంగ్రెస్ నాయకులు ఎర్రపురెడ్డి శరత్ గిరి రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని ఆయన స్వగృహంలో గ్రామ ముస్లిం ఆడ పడుచులకు రంజాన్ తోఫాను అందజేశారు. సుండుపల్లె మండల జేసిఎస్ కన్వీనర్ రెహమాన్ ఖాన్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులకు ప్రత్యేకంగా తోఫాను అందజేసిన ఎర్రపురెడ్డి శరత్ గిరి రెడ్డి వదాన్యతకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మండలంలో ప్రజా సమస్యలను తీర్చడంలో తన వంతు పాత్ర పోషిస్తున్న ఎర్రపురెడ్డి శరత్ గిరి రెడ్డికి రంజాన్ సందర్భంగా ఇటువంటి కార్యక్రమం నిర్వహించడం సంతో షంగా ఉందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ముస్లిం మహిళలకు ఎర్రపు రెడ్డి జనార్దన్ రెడ్డి చేతుల మీదుగా రంజాన్ తోఫాను పంపిణీ చేయడం జరి గింది. కార్యక్రమంలో సుండుపల్లి గ్రామం ముస్లిం మైనారిటీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్ డైలీ రిపోర్ట్..!

## కోడ్ అమలు నుండి ఇప్పటి వరకు... 246 ఫిర్యాదులకు 242 పరిష్కారం, రూ.26,00,376 ల నగదు, రూ.68,14,100 ల విలువైన లిక్కర్, ఇతర వస్తువుల సీజ్

కడప, మేజర్‌న్యూస్: : జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై.. మొత్తం 246 ఫిర్యాదులు అందగా.. 242 ఫిర్యాదులకు పరిష్కారం అందించామని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై వేర్వేరు ఫిర్యాదు వేదికల ద్వారా అందిన ఫిర్యాదులపై జిల్లా ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో చర్యలు తీసుకోవడం జరుగుతోంది. అందులో భాగంగా.. 27-03-2024 (బుధవారం) మధ్యాహ్నం 12 గంటలకు.. జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్.. ఫిర్యాదుల పరిష్కార నివేదికను విడుదల చేయడం జరిగింది. మొత్తం 246 ఫిర్యాదులు అందగా.. 242 ఫిర్యాదులకు పరిష్కారం అందగా 4 ప్రోగ్రెస్ లో ఉన్నాయి. ఆ వివరాలు క్రింది విధంగా ఉన్నాయి. ప్రింట్ మీడియా ద్వారా 53 ఫిర్యాదులు అందగా.. 50 ఫిర్యాదులను పరిష్కరించడం జరిగింది. 3 ప్రోగ్రెస్ లోవున్నాయి. కంప్లైంట్ మానిటరింగ్ యాప్/సీఈవో ద్వారా 28 ఫిర్యాదులు అందగా.. 27 ఫిర్యాదులను పరిష్కరించగా 1 ప్రోగ్రెస్ లో ఉంది. డిస్ట్రిక్ట్ కాల్ సెంటర్ ద్వారా 3 ఫిర్యాదులు అందగా.. మూడింటిని పరిష్కరించడం జరిగింది. ఎన్. జి.పి.ఎస్.(1950) ద్వారా 3 ఫిర్యాదులు అందగా.. మూడింటిని పరిష్కరించడం జరిగింది. ఎన్.జి.ఎస్.పి (సిటిజన్) యాప్ ద్వారా 135 ఫిర్యాదులు అందగా 135 పరిష్కరించడం జరిగింది. సోసియల్ మీడియా ద్వారా 15 ఫిర్యాదులు అందగా... 15 పరిష్కరమయ్యాయి.ఎలెక్ట్రానిక్ మీడియా ద్వారా 5 ఫిర్యాదులు అందగా.. 5 ఫిర్యాదులను పరిష్కరించడం జరిగింది. ఆఫ్ లైన్ ద్వారా 4 ఫిర్యాదులు అందగా.. 4 పరిష్కార మయ్యాయి. ఎఫ్.ఎస్.టి., ఎస్.ఎస్.టి., పోలీసు ఎన్ఫోర్స్మెంట్ టీమ్స్ ద్వారా చేపట్టిన సీజర్ మేనేజ్మెంట్ ప్రక్రియ ద్వారా కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుండి ఇప్పటి (26-03-2024)వరకు.. జిల్లా వ్యాప్తంగా రూ.26,00,376 ల మేర నగదు, రూ.68,14,100 ల విలువైన లిక్కర్, ఇతర వస్తువులను సీజ్ చేయడం జరిగింది. అలాగే 129 ఎఫ్.ఐ.ఆర్ కేసులు నమోదు చేయడం జరిగింది.

